




# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 21-01-2024 | VIJAYABHANU DAILY ⁕ VISAKHAPATNAM | సంపుటి : 48 సంచిక : 107 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## సముద్ర స్నానం.. ప్రత్యేక పూజలు..

### రామేశ్వరంలో ప్రధాని మోదీ



రామేశ్వరం: అయోధ్య రామమందిర ప్రారంభోత్సవ వేళ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తమిళనాడులోని రామేశ్వరంలో పర్యటించి రామనాథస్వామి ఆలయాన్ని సందర్శించారు. అంతకుముందు ప్రధాని ఇక్కడి అగ్ని తీర్థంలో సముద్ర స్నానమాచరించారు. అంతేకాక ఆలయంలోని తీర్థ బావుల పవిత్ర జలాలనూ ఒంటిపై పోసుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి భజనల్లో పాల్గొన్నారు. రామాయణంతో సంబంధం ఉన్న ప్రాంతం రామేశ్వరం. రావణాసురుడిని వధించిన తర్వాత రాముడు పాపాన్ని పోగొట్టుకునేందుకు ఇక్కడి సముద్ర తీరంలో శివలింగాన్ని తయారుచేసి పూజించాడు. ద్వాదశ జ్యోతిర్లింగాల్లో రామనాథస్వామి ఆలయంలోని శివలింగం ఒకటి. ఏడాది పొడవునా లక్షల మంది భక్తులు ఇక్కడికి వస్తుంటారు. ఇక్కడి అగ్నితీర్థం సహా 22 తీర్థ బావుల్లోని పుణ్య జలాలను అయోధ్యకు తీసుకెళ్తున్నారు. ప్రధాని మోదీ కొన్ని రోజులుగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో రాముడి జీవితంతో ముడిపడి ఉన్న ఆలయాలను సందర్శిస్తోన్న విషయం తెలిసిందే. అందులో భాగంగా మహారాష్ట్ర నాసిక్‌లోని రామ్‌కుండ్ కాలారామ్ దేవాలయం, ఆంధ్రప్రదేశ్ లేపాక్షిలోని వీరభద్ర ఆలయం, కేరళ గురువాయుర్ ఆలయం, త్రిప్రయార్ రామస్వామి దేవాలయాలను ఇప్పటికే దర్శించుకున్నారు. శనివారం తిరుచిరాపల్లి రంగనాథస్వామి, రామేశ్వరంలోని రామనాథస్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించారు.

## నా బయోగ్రఫీ రాసే బాధ్యతను ఈయనకు అప్పగిస్తున్నా

### : మెగాస్టార్ చిరంజీవి

### విశాఖలో లోక్‌నాయక్ పురస్కారాల ప్రదానోత్సవం



విశాఖపట్నం, మధురవాడ: **(విజయభాను న్యూస్)** :అగ్ర కథానాయకుడు చిరంజీవి తన జీవిత చరిత్ర పుస్తకం రాసే బాధ్యతను ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్‌కు అప్పగించారు. ఈ విషయాన్ని ఆయన స్వయంగా వెల్లడించారు. లోక్ నాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖ రుషికొండ ఏ-1 గ్రాండ్ కన్వెన్షన్ వేదికగా ఎన్టీఆర్ 28వ పుణ్యతిథి, ఏయన్నార్ శత జయంతి కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా చిరంజీవి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా యండమూరి వీరేంద్రనాథ్‌ను ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తదితరులతో కలిసి సత్కరించి సాహిత్య పురస్కారం, రూ.2 లక్షల నగదు చెక్కును అందించారు. అనంతరం చిరంజీవి మాట్లాడుతూ.. "నేను స్టార్‌గా ఎదగడానికి యండమూరి రచనలు ఎంతగానో ఉపయోగపడ్డాయి. ఆయన మేధా సంపత్తి నుంచి వచ్చిన పాత్రలే నా కెరీర్‌కు సోపానాలు అయ్యాయి. ఆయన సినిమాలతోనే నాకు మెగాస్టార్ బిరుదు వచ్చింది. 'అభిలాష' నవల గురించి నాకు మొదట తరువాయి 2లో..

## అపూర్వరీతిలో స్వాగతించిన విద్యార్థి లోకం



ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శనివారం ఉదయం వీసీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం వరుసగా రెండవ పర్యాయం ఆయనను వీసీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏయూ పరిపాలనా భవనం వద్దకు చేరుకున్న ఆయనకు రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ మెక్కను అందించి స్వాగతించారు. అనంతరం వర్సిటీ విద్యార్థులు, ఉద్యోగులు, ఆచార్యుల నుంచి అపూర్వ స్వాగతం లభించింది.

వార్త 8లో

## వైఎస్ఆర్ ఆశయాల కోసమే కాంగ్రెస్‌లో చేరా



కడప: రాజశేఖర్‌రెడ్డి ఆశయాల కోసమే కాంగ్రెస్‌లో చేరానని వైఎస్ షర్మిల తెలిపారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా ఆదివారం బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో.. శనివారం సాయంత్రం ఇడుపులపాయలోని వైఎస్ఆర్ సమాధి వద్ద ఆమె నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ "తండ్రి ఆశీర్వాదం కోసమే ఇడుపులపాయ వచ్చా. రాజశేఖర్‌రెడ్డికి కాంగ్రెస్, ఆ పార్టీ సిద్ధాంతాలంటే ప్రాణంతో సమానం. వాటి కోసం ఎంతదూరమైనా వెళ్లేవారు. మన దేశంలో సెక్యులరిజం అనే పదానికి అర్థమే లేకుండా పోయింది. రాజ్యాంగానికి గౌరవం లేదు. కాంగ్రెస్ సిద్ధాంతాలు నిలబడాలి, దేశానికి మంచి జరగాలనే కాంగ్రెస్‌లో చేరా. రాహుల్‌గాంధీని ప్రధానిని చేసేంత వరకు మా పోరాటం ఆగదు" అని తెలిపారు. మాజీ మంత్రి రఘువీరారెడ్డి మాట్లాడుతూ%"% కొన్ని పార్టీలు బానిసలు కావొచ్చు..కానీ, రాష్ట్రంలో కాంగ్రెస్ బానిస కాదన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసే వరకు అందరం కలిసి పనిచేస్తామన్నారు. సీనియర్‌నేత కేవీపీ రామచంద్రరరావు మాట్లాడుతూ "రాష్ట్రంలో కాంగ్రెస్‌కి దిక్సూచిలా వైఎస్ఆర్ పనిచేశారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారు. ఆయన ఆశయాల కోసం, రాహుల్‌గాంధీని ప్రధానిగా చూసేందుకే షర్మిల కాంగ్రెస్‌లోకి వచ్చారు" తరువాయి 2లో..

## అరకు కాఫీని ప్రపంచానికి పరిచయం చేయాలి

### జగన్ దోచేది ఎక్కువ.. జనాలకు ఇచ్చేది తక్కువ

### తెదేపా అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు



అరకు: ఎంతో ప్రత్యేకత కలిగిన అరకు కాఫీని ప్రపంచానికి పరిచయం చేయాలని తెదేపా అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దావోస్‌కు ఇప్పటికే అరకు కాఫీ రుచి చూపించామన్నారు. అల్లూరి జిల్లా అరకులో నిర్వహించిన 'రా.. కదలి రా' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. తెదేపా అరకు కాఫీని ప్రమోట్ చేస్తే.. వైకాపా గంజాయిని చేస్తోందని విమర్శించారు. "గిరిజనుల పొట్టకొట్టే ప్రభుత్వం వైకాపా. నమ్మించి గొంతు కోసిన వ్యక్తి జగన్. గిరిజన ప్రాంతాల్లోని ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని సంకల్పించా. నేను గతంలో ఇచ్చిన జీవో నెంబర్ 3ని ఎందుకు రద్దు చేశారో వైకాపా చెప్పాలి. సామాజిక న్యాయం చేస్తానని సీఎం గొప్పలు చెబుతున్నారు. జీవో నెంబర్ 3 రద్దు చేయడం సామాజిక న్యాయమా? మళ్లీ తెదేపా అధికారంలోకి రాగానే దానిని పునరుద్ధరిస్తాం. గిరిజనుల కోసం మేం 16 పథకాలు ప్రత్యేకంగా తీసుకొచ్చాం. వాటిని ఎందుకు రద్దు చేశారో జగన్ చెప్పాలి. గిరిజనుల పిల్లలు చదువుకోవడం ఆయనకు ఇష్టం లేదు. అందుకే ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం రద్దు చేశారు. ప్రపంచంలో ఎక్కడ చదివినా గిరిజనులకు స్కాలర్‌షిప్పులు ఇస్తే.. దాన్నీ తీసేశారు. నైపుణ్యం కోసం శిక్షణ కేంద్రాలు పెడితే వాటినీ ఊడగొట్టారు. గిరిపుత్రిక కల్యాణ పథకాన్నీ రద్దు చేశారు. గిరిజనులకు 50 ఏళ్లకే పింఛన్ ఇచ్చిన ఘనత తెదేపాది. గిరిజనుల సహజ సంపదను దోచుకునే వ్యక్తి జగన్" అని చంద్రబాబు మండిపడ్డారు. "గిరిజన ప్రాంతంలో ఎక్కడైనా రహదారి వేశారా? తరువాయి 2లో..

## రష్మిక 'డీప్ ఫేక్' కేసు.. కీలక నిందితుడి అరెస్టు

### కేసు దర్యాప్తు చేస్తున్న ఢిల్లీ పోలీసులు

ఢిల్లీ: ప్రముఖ సినీనటి రష్మిక డీప్‌ఫేక్ వీడియో కేసులో ఏపీలోని గుంటూరుకు చెందిన ఈమని నవీన్ (24)ను అరెస్టు చేసినట్లు ఢిల్లీ డీసీపీ హేమంత్ తివారీ వెల్లడించారు. అతడే ఈ వీడియో సృష్టించినట్లు అనుమానాలు ఉన్నాయన్నారు. నిందితుడి నుంచి ల్యాప్‌టాప్, మొబైల్ స్వాధీనం చేసుకొని, విచారిస్తున్నట్లు చెప్పారు. డిలీట్ చేసిన డేటాను పునరుద్ధరించేందుకు యత్నిస్తున్నామన్నారు. రష్మిక పేరుతో తరువాయి 2లో..






## గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

### అధికారులతో సమీక్షించిన జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్



విశాఖపట్టణం : గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు చేయాలని అధికారులందరూ సమన్వయంతో వ్యవహరించి పటిష్ట చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ పేర్కొన్నారు. ఆయా శాఖల పరిధిలో చేయాల్సిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సన్నాహక సమావేశం శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీసీ హాలులో ఆయన అధ్యక్షతన జరిగింది. వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలను విధిగా నిర్వర్తించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. వేడుకలు నిర్వహించే మైదానాన్ని సిద్ధం చేయాలని, పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని పోలీస్, జీవీఎంసీ అధికారులకు సూచించారు. ప్రోటోకాల్ బాధ్యతలు, సీటింగ్ ఎరేంజ్మెంట్సు చూసుకోవాలని ఆర్డీవోకు చెప్పారు. సాంస్కృతిక ప్రదర్శనలు గత ఏడాది మాదిరిగానే నిర్వహించాలని, ఈ ఏడాది మరిన్ని విభిన్నమైన తెలుగు పాటలను ఎంపిక చేయాలని డీఈవోకు సూచించారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని, ప్రత్యామ్నాయంగా జెనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తూ స్టాళ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఆయా శాఖల సాధించిన ప్రగతి నివేదికలను త్వరితగతిన పంపించాలని చెప్పారు. ఈ ఏడాదిలో జిల్లా సాధించిన ప్రగతి విశేషాలను తెలియపరుస్తూ శకటాలను ప్రదర్శించాలని, అందరూ సమన్వయం వహించుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. సమావేశంలో డీఆర్వో కె. మోహన్ కుమార్, ప్రత్యేక ఉప కలెక్టర్ అఖిల, సీపీవో శ్రీనివాసరావు, సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు వి. మణిరామ్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు, డీఈవో చంద్రకళ, సివిల్ సప్లై, ఐసీడీఎస్, జీవీఎంసీ, విద్యుత్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నా తల్లి డెత్ సర్టిఫికేట్ అందించి న్యాయం చేయండి

– బాధితుడు ధనాల శంకరరావు డిమాండ్



పేదవాల్తేరు, : నా తల్లి చనిపోయి మూడేళ్లు దాటిన నేటి వరకూ తనకు మరణ ధృవీకరణ పత్రం ఇచ్చే విషయంలో జీవీఎంసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, తక్షణమే తమకు ఆయా డెత్ సర్టిఫికేట్ అందించి తనకు న్యాయం చేయాలని బాధిత కుమారుడు ధనాల శంకర్‌రావు కోరారు. శనివారం నగరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాతల్లి జీవీఎంసీలోని శానిటేషన్ విభాగంలో స్వీపర్‌గా విధులు నిర్వహిస్తూ 4-5-2021న మరణించారని, ఆ తర్వాత స్మశానవాటికలో ఇచ్చిన పత్రం ఆధారంగా జీవీఎంసీలో మరణ ధృవీకరణ పత్రం కోసం దరఖాస్తు చేస్తే నేటికి జీవీఎంసీ అధికారులు ఆయా ధృవీకరణ పత్రాన్ని అందించకుండా, తల్లి ధనాల లక్ష్మీ పేరును కోనా లక్ష్మిగా నకిలీ ఆధార్‌కార్డు ద్వారా మార్పు చేశారు. వాస్తవానికి నా తల్లి నా ఇంటిలోనే మరణిస్తే వేరే ప్రాంతంలో మరణించినట్టు తప్పుడు మరణ ధృవీకరణ పత్రం అందించారని, దీంతో నాకు ఉద్యోగం అవకాశం లేకుండా నిరుద్యోగిగా ఉండిపోయానని, తక్షణమే జీవీఎంసీ అధికారులు స్పందించి తన తల్లి డెత్ సర్టిఫికేట్‌ను అందించాలని కోరారు. అయితే తనకు న్యాయం చేయాలని కలెక్టర్ స్పందన కార్యక్రమంలో మూడుసార్లు, ప్రతివారం జీవీఎంసీ స్పందనలో, స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌కు సైతం కలసి ఫిర్యాదు చేశామని,అయినా నేటికి తమకు న్యాయం జరగలేదని, ఇప్పటికైనా తమకు న్యాయం జరిగేలా చూడాలని , తక్షణమే తన తల్లి డెత్ సర్టిఫికేట్‌ను ఇవ్వాలని బాధిత కుమారుడు శంకర్‌రావు, కోడలు వరలక్ష్మీ కోరారు.

## కులగణనలో శిష్టకరణాలుగానే నమోదు చేసుకోండి

### లయన్ డొంకాడ అనిల్ కుమార్



విశాఖ రూరల్ : మధురవాడ (విజయభాను న్యూస్) : శిష్టకరణాలు అభివృద్దే తమ లక్ష్యమని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ డొంకాడ అనిల్ కుమార్ అన్నారు. జీవీఎంసీ 6 వ వార్డు పరిధి పీఎం పాలెం లో గల శిష్టకరణాల సేవా సంఘం కార్యాలయంలో శనివారం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర శిష్టకరణాల సంఘం అధ్యక్షులు ఎస్.ఎన్.కె మహంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరికతోట చంద్రమౌళి హాజరయ్యారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ వెల్ఫేర్ & డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ అనూష పట్నాయక్ సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేయబడుతున్న కులగణన కార్యక్రమానికి సంబంధించి అధికారులు సంప్రదించినప్పుడు కులం స్పష్టంగా శిష్టకరణం అని మరియు బీసీ–డి కి చెందిన వారిమని తెలియజేయాలని కోరారు. అదేవిధంగా ఆధార్ కార్డ్ వివరములు వెబ్సైట్ లో పొంది పరిచిన వెంటనే కులము శిష్టకరణం అని ఉందో లేదో నిర్ధారణ చేసుకోవాలని పేర్కొన్నారు. ఏదైనా కారణంగా అలా లేనియెడల గ్రామ సచివాలయం సిబ్బందిని గాని లేదా వాలంటరీని గాని సంప్రదించి సరి చేసుకోవాలని కోరారు. అలాగే సందేహాలు కోసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరికతోట చంద్రమౌళి ని సంప్రదించవలసిందిగా కోరారు. అనంతరం పలువురు ప్రముఖులను సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మంత్రి రాజశేఖర్, మహిళా అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జయతి ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులు శేఖర్ మహంతి శ్రీనివాస్, ఎన్.ఎన్. రావు, మండువకురిటి లక్ష్మీ, విశాఖపట్నం జిల్లా నాయకులైన గౌరవ అధ్యక్షులు డాక్టర్ సుధాకర్ పట్నాయక్, ప్రధాన కార్యదర్శి మంత్రి మూర్తి, కోశాధికారి దదిరావు హరినాథ్, పీఎం పాలెం శిష్టకరణాల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జివిఎంసి 2వ జోన్ లో బహిరంగ వేలము

విశాఖపట్నం, జనవరి–20: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 2వ జోన్ (మధురవాడ) పరిధిలోని దిగువ పేర్కొన్న గుత్తలను అశీలు వసూలు చేయుటకు, గుత్తకు ఇచ్చేందుకుగాను తేది 24.01.2024 ఉ.గం.11.00 లకు 2వ జోన్ మధురవాడ కార్యాలయం నందు కమీషనరు వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలం నిర్వహించబడుతుందని 2వ జోన్ జోనల్ కమీషనరు కె.కనకమహలక్ష్మి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ముఖ్యంగా మధురవాడ లోని రోజువారి మార్కెట్, శనివారపు సంత ఆశీలు వసూలు, ముడసర్లోవ పార్కు ప్రవేశ రుసుము, ముడసర్లోవ పార్కు వద్ద వాహనాల పార్కింగ్ రుసుము, ముడసర్లోవ పార్కు నందు క్యాంటీన్ నిర్వహణ, మధురవాడ జోన్ నందు మిధిలాపురి వుడాకొలనీ, ముడసర్లోవ వద్ద గల మామిడి, కొబ్బరి చెట్ల ఫలసాయము, పీవీ నరసింహారావు కళ్యాణమండపం, ఆరిలోవ ఆఖరి బస్ స్టాప్ కళ్యాణమండపం, మారికవలసలోని ఆర్ జి కె కళ్యాణ మండపం మొదలైన వాటికి వేలంపాట నిర్వహించబడును. కావున ఆసక్తి గల వ్యక్తులు లేదా సంస్థలు సదరు బహిరంగ వేలం నందు సంబంధిత ధృవ పత్రాలతో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనదని ఆమె తెలిపారు. పూర్తి వివరాల కొరకు 2వ జోన్ నందు కార్యాలయ పని వేళలలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమీషనరు తెలిపారు.

### ఇండియా టుడే గ్రూప్ విద్యా సమ్మిట్ కు ఎంపికైన డైట్ అధ్యాపకుడు గొట్టేటి రవి



భీమునిపట్నం: విజయభాను న్యూస్ ఈనెల 23,24 తేదీలలో తిరుపతి,హెటల్ తాజ్ లో జరగబోయే పాఠశాల విద్యా శాఖ నిర్వహించే ఇండియా గ్రూఫ్ విద్యా సదస్సుకు భీమిలి జిల్లా విద్యా శిక్షణా సంస్థ (డైట్) వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి ఎంపికైనట్టు డైట్ ప్రిన్సిపాల్ ఎల్.సుధాకర్ తెలిపారు. గ్లోబల్ ఎడ్యుకేషన్ కమ్యూనిటీ నుండి ప్రముఖ వ్యక్తులు, సబ్జెక్ట్ నిపుణులు ఆలోచనా నాయకులను తీసుకురావడం ఈ సమ్మిట్ లక్ష్యం అని అన్నారు. గొట్టేట రవి మాట్లాడుతూ విద్యార్థులలో ప్రపంచ సామర్థ్యాన్ని పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యా భవిష్యత్తుపై చర్చించేందుకు ఈ శిఖరాగ్ర వేదికగా ఉపయోగపడుతుందని చెప్పారు.రెండు రోజుల సమ్మిట్ లో రాష్ట్ర విద్యా బోర్డు పధకాలు, విద్యలో డిజిటల్ విప్లవం, స్కిల్ డెవలప్‌మెంట్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ పెంపు,ఉత్ప్రేరకంగా సాధికారత తదితర అంశాలపై చర్చిస్తారని ఆయన తెలిపారు.

## జయహో– బిసి సదస్సును విజయవంతం చేయండి

### నాయకులకు కార్యకర్తలకు చిన్న పిలుపు



పరవాడ:–పరవాడ మండలం తెలుగుదేశం పార్టీ నాయకుల నేడు మధ్యాహ్నం 2 గంటలకు పరవాడ మరిడి మాంబ కళ్యాణ మండపం లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యం లో బీసీ సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది అని మండల టిడిపి అధ్యక్షులు వియ్యపు చిన్న పేర్కొన్నారు . ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మన ప్రియతమ నాయకులు మాజీ మంత్రి వర్యులు బండారు సత్యన్నారాయణ మూర్తి విచ్చేయు చున్నారు అని అన్నారు. కావున మండలం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,సమన్వయ కమిటీ సభ్యులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీ సభ్యులు , మాజీ ఎంపీపీ లు , మాజీ జెడ్పీటీసీ లు, బీసీ నాయుకులు , అన్ని బీసీ సంఘాలు నాయుకులు ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున పాల్గొని , మన సమస్యలు పరిష్కరించుకునే విధముగా బిసి సదస్సు ను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా చిన్న కోరారు..

## ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : మండల స్థాయి ఆడదాం ఆంధ్ర కోకో , కబడ్డీ క్రీడాకారులకు కిట్లు శనివారం పంపిణీ చేశారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆడదాం ఆంధ్రా పోటీలలో మండల స్థాయిలో విజయం సాధించిన జట్లకు నియోజకవర్గ స్థాయిలో పాల్గొనడానికి కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకరరావు , అచ్యుతాపురం సర్పంచ్ కూంద్రపు విమలానాయుడు , ఎంపీడీవో , అధికారులు , మాడెం సూరి అప్పారావు , క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు .

## టీటీడీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి ని కలిసిన జడ్పీటీసీ పి.ఎస్.రాజు



పరవాడ : తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ తిరుపతి నియోజకవర్గం ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు స్టాండింగ్ కమిటీ సభ్యులు పరవాడ జెడ్పటిసి పైలా సన్యాసిరాజు పుష్ప గుచ్ఛం అందజేసిమర్యాద పూర్వకింగా కలిశారు. అనంతరం దుశాలువాతో ఘనంగా సత్కరించారు.

## అంగన్వాడీ లకు మద్దతుగా సిఐ టి యు ర్యాలీ, రాస్తారోకో




భీమునిపట్నం : విజయభాను న్యూస్ గత నలబై రోజులు గా చేస్తున్న అంగన్వాడీ వర్కర్లు, సహాయకులు చేస్తున్న సమ్మె, నిరవధిక నిరాహార దీక్షలు, రిలే దీక్షలకు, పోరాటానికి మద్దతుగా సిఐ టి యు భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో తగరపువలస ప్రైవేట్ మార్కెట్ వద్ద శని వారం రాస్తారోకో నిర్వహించారు. అంతకు ముందు తగరపువలస సిఐటియు కార్యాలయం నుంచి కార్మికవాడ,జంక్షన్ మీదుగా మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ లు 40 రోజులుగా పోరాటం చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు గా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. గర్భిణిల కు,బాలింతలకు, పిల్లలకు పోషకాహారం అందిస్తూ, వారి ఆరోగ్యాన్ని కంటికి రెప్పలా కాపాడు తున్న అంగన్వాడీ ల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడాలని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి వారి సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ టి యు జోన్ కార్యదర్శి రవ్వ నరసింగరావు, ఐద్వా జోన్ కార్య దర్శి కె నాగ రాణి, కె వి పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాగం లక్ష్మి,డి వై ఎఫ్ ఐ నాయకులు ఎస్ శ్రీనివాస వర్మ, జి వి ఎం సి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు సురేష్, రాజేష్, ఆటో, ముఠా సంఘాల ప్రతినిధులు నీ లా తి రాము, రీసు నరసింగరావు, పోలయ్య తది తరులు పాల్గొన్నారు.

## నా బయోగ్రఫీ రాసే బాధ్యతను ఈయనకు అప్పగిస్తున్నా

మా అమ్మ చెప్పింది. అదే నవలను కేఎస్ రామారావుగారు నన్ను హీరోగా పెట్టి సినిమా తీశారు. కోదండరామిరెడ్డి దర్శకత్వం, ఇళయరాజా పాటలు మంచి పేరు తెచ్చాయి. కెరీర్‌లో నేను సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకోవడానికి ఉపయోగపడ్డాయి. 'ఛాలెంజ్' ఎంతో మంది యువతను ప్రభావితం చేసింది. నా సినిమా విజయాల్లో సింహభాగం యండమూరి వీరేంద్రనాథ్ రచనలదే. ఆయన నా బయోగ్రఫీ రాస్తాననడం నిజంగా సంతోషంగా ఉంది"

"యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ నాకు చిరకాల మిత్రులు. అన్ని రంగాల్లోనూ ఆయన రాణించారు. నాకు గురు సమానులైన ఎన్టీఆర్, ఏయన్నార్‌లను గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన చెప్పగానే మరో ఆలోచన లేకుండా వస్తానని అన్నాను. తెలుగు చిత్ర పరిశ్రమకు రెండు కళ్లుగా భావించే వారితో కలిసి పనిచేయడం నా అదృష్టం. ప్రేక్షకులు మెచ్చేలా ఇద్దరూ పోటీపడి సినిమాలు తీశారు. 'తిరుగులేని మనిషి' షూటింగ్ సందర్భంగా నేనే స్వయంగా స్టంట్ చేస్తుంటే, నాకు ఒక సూచన చేశారు 'ఆర్టిస్ట్‌లది విలువైన జీవితం, ప్రతి విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలి. ఏదైనా జరిగితే నిర్మాత నష్టపోతాడు' అని అన్నారు. అప్పుడు ఉడుకురక్తం కావడంతో అన్నీ రియల్‌గా చేయాలని ఆశపడుతూ ఉండేవాడిని. కానీ, ఆ తర్వాత ఏడాదే 'సంఘర్షణ'లో గాయపడి ఆర్నెల్ల పాటు ఏ సినిమా షూటింగ్‌లోనూ పాల్గొనలేకపోయాను. పెద్దలు ఏది చెప్పినా ఆలోచించి చెబుతారని అప్పుడు అర్థమైంది. 'సినిమా ఇండస్ట్రీలో సూపర్‌స్టార్ జీవితం శాశ్వతం కాద'ని ఎన్టీఆర్ చెప్పేవారు. విలాసవంతమైన వస్తువుల కాకుండా, ఇళ్లు, స్థలాలు కొనుక్కోమని సలహా ఇచ్చారు. అవే ఇప్పుడు నన్నూ నా కుటుంబాన్ని కాపాడుతున్నాయి. ఇక ఏయన్నార్ చాలా ఫ్రెండ్లీగా ఉండేవారు. ఏదైనా సరదాగా మాట్లాడేవారు. తనలోని బలహీనతలు ఎలా బలాలుగా మార్చుకున్నారో చెప్పారు. అలా వాళ్లిద్దరి నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా" అని చిరంజీవి అన్నారు.

బెంగళూరు తెలుగు సమాఖ్య అధ్యక్షులు రాధాకృష్ణంరాజు దంపతులు, మానసిక వైద్య నిపుణులు ఇండ్ల రామసుబ్బారెడ్డి, అంతర్జాతీయ పర్యటన శాఖ నిపుణులు, కవి పండితులు టి.విల్సన్ సుధాకర్ తదితరులను సత్కరించారు. వీరికి ఫౌండేషన్ అందించిన జీవన సాఫల్య పురస్కారాలు, వేర్వేరుగా 50 వేల రూపాయల నగదు చెక్కులు అందించారు. కార్యక్రమంలో ఏపీ హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ ఆకుల శేషసాయి, ఎంపీ లావు కృష్ణదేవరాయులు, గంటా రవితేజ, దసపల్లా హెటల్ అధినేత రాఘవేంద్రరావు, పైడా కృష్ణప్రసాద్ దంపతులు హాజరయ్యారు.

## అరకు కాఫీని ప్రపంచానికి పరిచయం చేయాలి

సకాలంలో వైద్యం అందకపోవడంతో చిట్టంపాడుకు చెందిన గర్భిణి చనిపోయారు. మృతదేహాన్ని ఇంటికి తీసుకుపోవాలంటే అంబులెన్స్ పంపలేదు. స్కూటర్‌పై ఎక్కించుకొని ఇంటికి తీసుకుపోవాల్సిన పరిస్థితి. ఆయన నొక్కే బటన్ ఒకటి.. బొక్కే బటన్ ఒకటి. జగన్ దోచేది ఎక్కువ.. జనాలకు ఇచ్చేది తక్కువ. విద్యుత్ ఛార్జీలు ఐదు రెట్లు పెంచేశారు" అని చంద్రబాబు విమర్శించారు.

## వైఎస్ఆర్ ఆశయాల కోసమే కాంగ్రెస్‌లో చేరా

అని వివరించారు. ఈ సందర్భంగా షర్మిల సమక్షంలో మాజీ మంత్రి అహ్మదుల్లా కాంగ్రెస్‌లో చేరారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా నియమితులైన తర్వాత తొలిసారి కడప జిల్లాకు విచ్చేసిన షర్మిలకు కాంగ్రెస్ నేతలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. సీనియర్‌నేతలు శైలజానాథ్, తులసిరెడ్డి, గౌతమ్, అహ్మదుల్లా తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

### రష్మిక 'డీప్ ఫేక్' కేసు.. కీలక నిందితుడి అరెస్టు

కొన్నాళ్లు ఫ్యాన్స్ పేజీని నడిపిన నిందితుడు.. ఫాలోవర్ల సంఖ్యను పెంచుకునేందుకే ఈ వీడియో రూపొందించినట్లు డీసీపీ తెలిపారు. మరో ఇద్దరు ప్రముఖుల పేర్లతోనూ ఫ్యాన్స్ పేజీలను నడిపినట్లు పోలీసులు గుర్తించారు. సోషల్ మీడియా తార జారా పటేల్ వీడియోకు రష్మిక ముఖాన్ని ఉపయోగించిన విషయం తెలిసిందే. చూడటానికి అభ్యంతరకరంగా ఉన్న ఆ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. టెక్నాలజీని చూస్తుంటే భయంగా ఉందంటూ రష్మిక ఆవేదన చెందారు. దిల్లీ మహిళా కమిషన్ నుంచి పోలీసులకు నోటీసులు అందాయి. గతేడాది నవంబరు 10న ఈ ఘటనపై కేసు నమోదు చేశారు.

### నేడు ఎమ్మెల్యే అదీప్ రాజ్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం



పరవాడ :–నేడు సాయంత్రం 3:00 గంటలకు దలాయి పాలెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పెందుర్తి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ అధ్యక్షతన పార్టీ ముఖ్య నాయకుల తో సమావేశం నిర్వహిస్తామని వైసిపి మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు పేర్కొన్నారు.. ఈ నెల 27 వ తేదీన భీమిలి లో మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన పార్టీ ముఖ్య కేడర్ తో జరగ బోవు మీటింగ్ కి హాజర అగుట కొరకు ఏర్పాటు చేసిన సమావేశానికి స్థానిక ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి శ్రీనివాస్ మరియు జడ్పీటీసీ పి ఎస్ రాజు హాజరయ్యే ఈ సమావేశంలో మండలం లో గల వైస్ ఎంపీపీ లు సర్పంచ్ లు,ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ, వై.సి.పి ముఖ్య నాయకులు పార్టీ మరియు నామినేటెడ్ పదవులలో వున్న నాయకులు మండల మరియు గ్రామ సచివాలయ కన్వీనర్లు గ్రామ పార్టీ అధ్యక్షులు మహిళా పార్టీ నాయకులు పార్టీ ముఖ్య కార్యకర్తలు అందరూ తప్పని సరిగాహాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోన రామారావు కోరారు.

## ఘనంగా ఆళ్వార్ దాస్ వర్ధంతి




విశాఖ రూరల్ : మధురవాడ (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 6 వ వార్డు పరిధి పీఎంపాలెం ఫ్రెండ్స్ వనిత వాకర్స్ క్లబ్ అధ్యక్షులు జి.జ్యోతి కమల ఆధ్వర్యంలో శనివారం తులసినగర్ వాకర్స్ పార్కులో వాకర్స్ ఇంటర్నేషనల్ ఫౌండర్ సుంకరి ఆళ్వార్ దాస్ 21 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా ఆళ్వార్ దాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి, అనంతరం మహిళలకు నడక పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ క్లబ్ ద్వారా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో కార్యదర్శి చిన్నారి, కోశాధికారి విజయలక్ష్మి, భ్రమరాంబ, రాజేశ్వరి, రోజా, సత్యవతి, గంటి లక్ష్మి, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గున్నారు.

# సాంకేతికత సహకారంతో రైతులకు మెరుగైన సేవలు

## అధికారులకు సూచించిన జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** ఆధునిక సాంకేతిక సహకారంతో రైతులకు మెరుగైన సేవలందించాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ పేర్కొన్నారు. జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాల రైతులకు సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ సూచించారు. శనివారం సాయంత్రం తన ఛాంబర్లో జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి, ధాన్యం కొనుగోలు సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అనుసరించాల్సిన పద్ధతులపై పలు మార్గదర్శకాలు జారీ చేశారు. రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచేందుకు అధికారులు కృషి చేయాలని హితవు పలికారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సవ్యంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని 10 ప్రొక్యూర్ సెంటర్లలో ఆరు వేల టన్నులకు గాను 4,280 టన్నులు ప్రొక్యూర్ చేసినట్లు గుర్తు చేశారు. ఫిబ్రవరి రెండో వారంలోగా లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఫిబ్రవరి 15 లోగా రబీలో వేసిన పంటను మొత్తం ఈ క్రాప్ బుకింగ్ చేయాలన్నారు. అర్హత కలిగిన వారికి పంట రుణాలు రెన్యువల్ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. విత్తనాలు, ఎరువులు ఆర్బీకే లలో నిత్యం అందుబాటులో ఉంచాలని సూచించారు.

వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ డీవీఏ ప్రసాద్ రాజు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అప్పలస్వామి, మండల, గ్రామ స్థాయిలో చర్చించిన విషయాలు జాయింట్ కలెక్టర్ కు చెప్పారు.

పశు సంవర్ధక, ఉద్యానవన, పట్టు పరిశ్రమ ఇతర అనుబంధ శాఖలు పౌరసరఫరాల శాఖ అధికారులు ఆయా శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పథకాలను గురించి వివరించారు. సమావేశంలో పశు సంవర్ధక శాఖ జేడీ రామకృష్ణ , అసిస్టెంట్ ఎల్.డి.ఎం. రమణ బాబు, పౌర సరఫరాల కార్పొరేషన్ డీఎం రోజారాణి , ఉద్యానవన శాఖ అధికారి మన్మధరావు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక భవన నిర్మాణానికి మేయర్ శంకుస్థాపన



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :-** నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పనే ప్రధమ కర్తవ్యంగా జివిఎంసి నిత్యం కృషి చేస్తుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె రెండవ జోన్ 11వ వార్డు పాత ఆరిలోవ బాలాజీ నగర్ లో రూ.15 లక్షల వ్యయంతో సామాజిక భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే వైయస్సార్ ప్రభుత్వ లక్ష్యమని, విశాఖను అభివృద్ధి పధంలో నడిపించడమే ప్రధాన ధ్యేయంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధనకు నగరంలో ప్రతి వార్డును అభివృద్ధి చేయడం జరుగుతుందని, ఇప్పటికే వార్డులలో ప్రజలకు అవసరమయ్యే అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అమలు చేయడం జరుగుతుందన్నారు. అలాగే రూ.15 లక్షల వ్యయంతో నేడు బాలాజీ నగర్ లో సామాజిక భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. సంభందిత పనులు వెంటనే మొదలుపెట్టి నిర్ణీత సమయానికే సామాజిక భవనం నిర్మాణం పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్ ను, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వైయస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆరిలోవ ప్రాంతం క్రొత్తగా రూపాంతం చెందిందని, ఆరిలోవలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగినదని తెలిపారు. ఆరిలోవ ప్రాంతంలో నివసిస్తున్న అధిక శాతం ప్రజలు పేదవారేనని వారికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించే దిశగా వైయస్సార్ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టి అమలు చేయడం జరిగినదని మేయర్ తెలిపారు.

# టిడిపి వీడి వైసీపీ తీర్థం పుచ్చుకున్న 40 కుటుంబాలు



సాలూరు విజయ భాను న్యూస్ జనవరి 19 : పార్వతీపురం నియోజకవర్గం స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న ఏడవ వార్డు కొత్తవలస నాయకులు, కార్యకర్తలు 40 కుటుంబాలు. ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ రోజు రోజుకీ మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు వైయస్సార్ పార్టీ సాగుతుంది అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనకు మెచ్చి, స్థానికులు, ఎమ్మెల్యే అలజంగి జోగారావు పనితీరుకు నచ్చి ఇప్పటికే వివిధ గ్రామాలు, వార్డుల నుంచి ఎంతోమంది వైయస్సార్ పార్టీలో చేరారని పట్టణ అధ్యక్షులు తెలిపారు. నేడు పార్వతీపురం పురపాలక సంఘం కొత్తవలస ప్రాంతం 7వ వార్డు నుంచి గత 40 ఏళ్లుగా టిడిపితో సాన్నిహిత్యంగా వస్తున్న నాయకులు బొద్దల కృష్ణ, బాణాల వెంకటి, యలగాడ రాము, బొద్దూరు గంగరాజుతో పాటు 40 కుటుంబాలు నేడు స్థానిక కౌన్సిలర్ బొత్స ఆనంద్ రావు, కో ఆప్షన్ సభ్యులు

మెరువ వెంకట్రావు ల ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సమక్షంలో ఆయన చేతులమీదుగా పార్టీ కండువా వేసుకొని పార్టీలో చేరడం జరిగినది. క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన నాయకులు అందరికి కూడా ఎమ్మెల్యే సాదరంగా స్వాగతం పలికారు. వైయస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, వార్డు కౌన్సిలర్ సభ్యులు రణభేరి చిన్నం నాయుడు, నాయకులు బూరి కృష్ణ, సువ్వాడ శ్రీనివాసరావు, జి చిరంజీవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాంకీలో రహదారి భద్రత ప్రతిజ్ఞ



**ముఖ్య అతిథిగా పరవాడ సీఐ బాల సూర్యారావు హాజరు**

పరవాడ:- నేషనల్ రోడ్ సేఫ్టీ వారోత్సవాల్లో భాగంగా రాంకీలో ఎంప్లాయిస్ కు అదే విధంగా డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించి వారిచే ప్రమాణం చేయించడమైనది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరవాడ సిఐ బాల సూర్యరావు హాజరై నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడప రాదు అని ప్రతి ఒక్కరు విధిగా ఏల్మెంట్ ధరించాలని, చర వాణి మాట్లాడుతూ వాహనం నడపరాదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రహదారి నిబంధనలు పాటించాలని, అతివేగంగా వాహనం నడపరాదని, సిటీ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు... ఈ కార్యక్రమంలో కార్మికులు ఉద్యోగస్తులు రాంకీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 60 లీటర్ల నాటు సారాతో నలుగురు అరెస్ట్

సాలూరు విజయభాను న్యూస్ జనవరి19 : సాలూరు టౌన్ సిఐ జి డి బాబు ఆదేశాల మేరకు టౌన్ ఎస్ ఐ మరియు సిబ్బంది జరిపిన దాడుల్లో సాలూరు టౌన్ మండపేట దరి భాష్యం స్కూల్ వద్ద నాటు సారా అమ్ముతూ, 40 లీటర్ల నాటు సారా తో కాడేలు లక్ష్మి మరియు రెడ్డి పాలకుమారి అను మహిళ ఇద్దరు పట్టుబడినారు.

అదే విధంగా డబ్బివీధి వద్ద జరిపిన దాడులలో 20 లీటర్ల నాటు సారాతో గొల్లది శ్రీను అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంతో రవాణా చేస్తు బి. వెంకట రమణ ఇంటి వద్దకు తీసుకుని వెళ్ళగా అకస్మాత్తుగా పోలీసులు జరిపిన దాడుల్లో ఈ ఇద్దరు వ్యక్తులు పట్టు కున్నారు. మొత్తం ముద్దయిలందరినీ కూడా అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం జరిగింది అని సిఐ జి డి బాబు తెలిపారు.

ఈ దాడుల్లో ఎస్ఐ సీతారాం, కానిస్టేబుల్ అప్పన్న, WPC సలోమి,హెూంగార్డు రాంబాబు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై సమీక్ష నిర్వహించిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం, జనవరి 20: దోమల వృద్ధిని అరికట్టేందుకు, సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ జివిఎంసి ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. శనివారం అయిన తన ఛాంబర్లో జివిఎంసి ప్రజారోగ్య అధికారులు, జిల్లా మలేరియా అధికారితో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ మాట్లాడుతూ గత సంవత్సరంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు, దోమల వృద్ధిని అరికట్టుటకు చేపట్టిన చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నగరంలో ఇటీవల పారిశుద్ధ్య కార్మికుల సమ్మె కారణంగా దోమలు ఎక్కువగా వృద్ధి చెంది డెంగ్యూ వ్యాదులు ప్రభలే అవకాశం ఉన్నందున వాటి నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. నగరంలో గత మూడు సంవత్సరాలకంటే ఈ సంవత్సరం డెంగ్యూ వ్యాదులు తగ్గుముఖం పట్టాయని తెలిపారు. నగరంలో 2021-22 సంవత్సరంలో 53 డెంగ్యూ కేసులు నమోదు కాగా, 2022-23 సంవత్సరంలో 56 డెంగ్యూ కేసులు, 2023-24 సంవత్సరంగాను ఇప్పటివరకు 26 డెంగ్యూ కేసులు మాత్రమే నమోదయ్యాయని, ఈ ఏడాది ప్రజలలో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టినందున డెంగ్యూ వ్యాధి కేసులు తగ్గాయని తెలిపారు. జివిఎంసి పరిధిలో 726 మంది మలేరియా సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని, అందులో 200 మంది కార్మికులను ఏఎల్ఓ యాక్టివిటీ, స్ప్రేయింగ్, ఫాగింగ్ వంటి కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నామన్నారు. అదనంగా తాత్కాలిక పద్దతిపై డెంగ్యూ వ్యాధుల నిర్మూలన కొరకు 399 మంది మలేరియా సిబ్బందిని తీసుకోవడం జరిగినదన్నారు. డెంగ్యూ కారణమయ్యే దోమలు వృద్ధి చెందకుండా అన్ని వార్డులలో ఆయిల్ బాల్స్ స్ప్రేయింగ్, ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నగరంలో గల ప్రతి వార్డులో వారానికి ఒకసారి స్ప్రేయింగ్, ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టాలని, వార్డు వాలంటీర్లు, ఎఎన్ఎంలు, మలేరియా సిబ్బంది ద్వారా వారానికి ఒకసారి ప్రతి ఇంటిని సందర్శించి దోమల వృద్ధిని అరికట్టుటకు, సీజనల్ వ్యాధుల నిర్మూలనకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దోమల నిర్మూలన కార్యక్రమాలు చేపట్టినప్పుడు తప్పని సరిగా సంబందిత వార్డు కార్పొరేటర్లకు తెలియపరచి, ప్రజలకు కల్పించవలసిన కార్యక్రమాలలో వారిని భాగస్వాములను చేయాలని అధికారులకు కమీషనర్ సూచించారు. దోమల వృద్ధిని అరికట్టుటకు నగరంలో ఉన్న చెరువులు, నీటి గుంటలలో 20 లక్షల గంభూసియ చేపలను విడుదలకు కేటాయించగా ఇప్పటికే 15 లక్షల గంభూసియ చేపలను విడుదల చేయడం జరిగిందని, మరో 5 లక్షలు గంభూసియ చేపలు విడుదల చేస్తామని కమీషనర్ తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ దోమల వృద్దిని అరికట్టుటకు ప్రతి ఇంటిలో వాటర్ ట్యాంకులపై మూతలు ఏర్పాటు చేయాలని, ప్రతి శుక్రవారం విధిగా తమ ఇండ్లలో ఉన్న నీటి నిల్వలను ఖాళీ చేసి, ఆరబెట్టి తాజాగా నింపుకోవాలన్నారు. ప్రతి ఇంటి పరిసరాలలో ఖాళీ సీసాలు, కొబ్బరి బొండాలు, ఫ్రిడ్జ్ వెనుక భాగంలో ట్రేలలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలని, సెప్టిక్ ట్యాంకుల యొక్క పైపులకు మెస్ లను ఏర్పాటు చేయాలని, కిటికీలకు దోమ తెరలు ఏర్పాటు చేసుకోవాలని, నిర్మాణంలో ఉన్న భవనాలు ఖాళీ ప్రదేశాలలో వ్యర్థాలు లేకుండా చూడాలని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మలేరియా సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు నివాసితులు దోమల నిర్మూలనకు వారికి సహకరించి వారి సూచనలను తీసుకోవాలని ప్రజలకు కమీషనర్ విజ్ఞప్తి చేశారు. అపార్ట్మెంట్లు, కమ్యూనిటీ గార్డెన్స్ నందు మలేరియా సిబ్బంది ఇండ్లలోకి అనుమతించనందున వారు డెంగ్యూ కారణమైన లార్వాను గుర్తించేందుకు ఆటంకం ఏర్పడుతుందని జిల్లా మలేరియా అధికారి తులసి కమీషనర్ కు తెలియజేయగా కమీషనర్ స్పందిస్తూ, అందుకు నివాసితులు మలేరియా సిబ్బందిని దోమల వృద్ధిని అరికట్టే చర్యలు చేపట్టుటకు నివాసితులు మలేరియా సిబ్బందిని ఇండ్లలోకి అనుమతించేలా నివాసిత సంక్షేమ సంఘ సభ్యులకు తెలియపరచి వారిని భాగస్వామ్యం చేయాలని కమీషనర్ అధికారులకు తెలిపారు. ఈ సమీక్షలో అదనపు కమీషనర్ డాక్టర్ వి.సన్యాసి రావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, బయాలజిస్ట్ సాంభమూర్తి, మలేరియా ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన అవంతీ




భీమునిపట్నం : విజయభాను న్యూస్ జీవియంసి 1,2,3,4 వార్డ్ లు భీమిలి మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి క్రీడల పోటీలు నుభీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభోత్సవం చేసారు ఆడుదాం ఆంధ్రా క్రీడల ఫోటీలు లో బాగంగా మంచి ప్రతిభ కనబరిచి మన నియోజకవర్గం నుంచి రాష్ట్ర స్థాయి లో టీమ్ లు ఆడాలని కోరుకుంటున్నాను అని ఆకాంక్షించారుకార్యక్రమం లో బాగంగా మండల వార్డు స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి ఆటలు ఫోటీలకు ఎంపికైన టీమ్ లకు శుభాకాంక్షలు తెలిపి వారికి క్రీడా కిట్టు లను అవంతి అందజేశారు అనంతరం అవంతి మాట్లాడుతూ మండలస్థాయి లో వార్డు స్థాయి లో జరిగిన క్రీడలు లో గెలుపొందిన ఈ టీమ్ లు ఇప్పుడు నియోజకవర్గం స్థాయి లో ఆడి అందులో ఎన్నిక కాబడిన టీమ్ లు జిల్లా స్థాయి లో ఆడుతారని మన నియోజకవర్గం నుంచి కూడా రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆడాలని కోరుకుంటున్నానని, క్రీడలు అనేవి పలు ప్రాంతాలు మద్య విభిన్న మనస్తత్వాలు కలిగిన క్రీడాకారులు మద్య మద్య మంచి స్నేహ బంధాలు ను పెంపొందిస్తాయని,ఆటలో గెలుపు ఓటములు సహజం ఓడిన వారు బాగా లేదు అనే భావన పక్కన పెట్టి ఓటమి రాబోయే గెలుపు కు నాంది గా భావించాలని,అలాగే క్రీడాకారులకు గెలుపు కంటె అతి ప్రాముఖ్యమైనది క్రమశిక్షణ తో కూడిన క్రీడా స్ఫూర్తి ని మైదానం లో కనపడం అనేది మరవకూడదని హితవు పలికారు.ప్రతిభా వంతులైన క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యతను గుర్తించి వారిని పైకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి క్రీడలకు నిధులు మంజూరు చేసి క్రీడలకు పెద్దపీట వేసారని, ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు ను విద్య తో పాటు పాఠశాల దశ నుంచే క్రీడల వైపు మక్కువ చూపేలా ప్రోత్సాహించి వారిలో ఉన్న ప్రతిభకు సరైన గుర్తింపు వచ్చేలా చేయాలని, ఈరోజు నేను ప్రాతినిధ్యం వహిస్తున్న భీమిలి లో అంతర్ జిల్లా ల పుట్ బాల్ టోర్నమెంట్ జరగడం చాలా సంతోషం గా ఉందని, నియోజకవర్గం స్థాయి లో జరుగుతున్న ఈ పోటీలకు వచ్చిన క్రీడాకారులు కు అన్ని రకాల సదుపాయాలు కల్పించి ఎలాంటి లోటు రానీయకుండా చూడాలని ఆర్గనైజేషన్ వారికి ఆదేశాలు జారీ చేస్తూ గెలుపు ఓటములు కు అనుగుణంగా క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి ని కనపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో - ప్రభుత్వ అదికారులు జీవియంసి 1,2,3,4 వార్డు వైసిపి శ్రేణులు మూడు మండలాల ప్రజా ప్రతినిధులు నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు

# చిత్తడి నేలల సంరక్షణపై 22న చిత్రలేఖన పోటీలు..

– ఆర్జేడీ, డీఈవో జీ నాగమణి

కాకినాడ : చిత్తడి నేల సంరక్షణ పై అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్, పాఠశాల విద్యాశాఖ మరియు అటవీ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరుగుతుందని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు మరియు జిల్లా విద్యాశాఖాధికారిణి జి.నాగమణి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారిణి మరియు ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జి.నాగమణి శనివారం కాకినాడ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆవరణలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిత్తడి నేలపై అవగాహన కల్పించడానికి విద్యార్థులకు చేతలేఖన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో అన్ని యాజమన్య పాఠశాలలలో చదువుతున్న 6 నుండి 10వ తరగతి చదువుచున్న విద్యార్థులు ఈ చిత్ర లేఖన పోటీలో పాల్గొన వచ్చని ఆమె తెలిపారు. నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా సమన్వయకర్త కె.వి.కే మహేశ్వరరావు మాట్లాడుతూ గాంధీనగర్ శాఖా గ్రంధాలయంలో (వివేకానంద పార్కు నందుగల) 22వ తేదీ ఉదయం 9.30 నిమిషాల నుండి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఉప విద్యాశాఖాధికారి జే.డేనియల్ రాజు, పిఠాపురం ఉప విద్యాశాఖాధికారిణి దాట్ల సుభద్ర, మండల విద్యాశాఖాధికారులు సి.హెచ్.రవి, పి.పుల్లయ్య, నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# రేపు రెడ్డి వారి గుండాలమ్మ తీర్ధన్ని జయప్రదం చేయండి





పరవాడ :-మండల కేంద్రమైన పరవాడ గ్రామంలో రెడ్డి వారి గుండాలమ్మ అమ్మవారి తీర్థ మహెూత్సవాన్ని రేపు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పట్లన్నీ పూర్తి చేసామని వైసిపి నాయకులు పెద్ద చెరువు అయ కొట్టు దారుల సంఘం ప్రెసిడెంట్ రెడ్డి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు అదే రోజు మధ్యాహ్నం ఆలయం వద్ద బారీ అన్నసమారాధన కార్యక్రమంతో పాటు సాయంత్రము అమ్మవారి తీర్థ మహెూత్సవాన్ని పురస్కరించుకుని పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి తీర్థ మహెూత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# విజయభాను సంపాదకీయం

## పరిణతితో ప్రవర్తించాలి

ప్రపంచంలో ఉన్న ఘర్షణలు చాల్లేదన్నట్టు కొత్త తగువులు పుట్టుకొస్తున్న తీరు ఆందోళన కలిగి స్తోంది. ఇస్లామిక్ రాజ్యాలైన ఇరాన్, పాకిస్తాన్‌లు ఉగ్రవాదాన్ని అణిచే పేరిట పరస్పరం క్షిపణులతో, డ్రోన్‌లతో దాడులు జరుపుకోవటం తాజా పరిణామమైతే ఇంతవరకూ ఇరుపక్షాలకూ సర్దిచెప్పటా నికి ఎవరూ ప్రయత్నిస్తున్నట్టు లేదు. పాక్ గగనతలాన్ని అతిక్రమించిన ఇరాన్ విమానాలు సున్నీ మిలిటెంట్ సంస్థ జైష్ అల్ అదల్ స్థావరాలపై దాడులు చేయగా పాకిస్తాన్ సైతం ఇదే వంకతో ఇరాన్ భూభాగంపై బాంబులు కురిపించింది. ఇరాక్, సిరియాలపైనా ఇరాన్ దాడులు చేసింది. ఉక్రెయిన్‌పై రష్యా దురాక్రమణ యుద్ధం మొదలై రెండేళు దాటుతుండగా, మూడు నెలల క్రితం గాజాలో ఇజ్రాయెల్ మొదలెట్టిన దాడులు విరామం లేకుండా సాగుతూనేవున్నాయి. దాదాపు 24,000 మంది పాలస్తీనా పౌరుల ప్రాణాలు బలయ్యాయి. అటు ఎర్ర సముద్రంలో హౌతీలపై అమెరికా, బ్రిటన్‌లు చేస్తున్న దాడులు ఫలిస్తున్న సూచనలు కనబడటం లేదు. ఇండో%--%పసిఫిక్‌ప్రాంతం రానున్న కాలంలో పెను సవాలు కాబోతున్నదని అగ్రరాజ్యాలు అంచనా వేసుకుని పది హేనేళ్లుగా పథక రచన చేస్తుండగా తాజా పరిణామాలు ఆ అంచనాలను తలకిందులు చేశాయి. దేశాల మధ్య ఉన్న విభేదాలు దీర్ఘకాలం అపరిష్కృతంగా ఉండిపోతే అవి ఏదో ఒక దశలో కొత్త బలాన్ని సంతరించుకుని మరింత సంక్లిష్టంగా మారుతాయి. ఇప్పుడు ఘర్షణలు తలెత్తిన ప్రాంతాలు, ఇప్పటికే ఉద్రిక్త వాతావరణం నెలకొన్న ప్రాంతాలు గమనిస్తే ఈ సమస్యలు కొత్తగా తలెత్తి నవి కాదని అర్థమవుతుంది. 1979లో ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం చోటుచేసుకుని అప్పటి పాలకుడు ఇరాన్ షా పదవీచ్యుతుడయ్యేవరకూ ఇరాన్, పాకిస్తాన్ రెండూ అమెరికాకు గట్టి మిత్ర దేశాలు. మనతో 1965లోనూ, ఆ తర్వాత 1971లోనూ పాకిస్తాన్ తలపడినప్పుడు ఆ దేశాన్ని అన్నివిధాలా ఆదుకున్న చరిత్ర ఇరాన్‌ది. పాకిస్తాన్ విచ్ఛిన్నాన్ని సహించబోనని ఇరాన్ షా పరోక్షంగా మన దేశాన్ని హెచ్చరించాడు. అలాగని ఇరాన్ పాకిస్తాన్ సరిహద్దులు ఎప్పుడూ ప్రశాంతంగా లేవు. అక్కడ స్థావరాలు ఏర్పర్చుకుని ఆ రెండింటినీ చికాకు పెడుతున్న బలూచిస్తాన్ మిలిటెంట్లకు కొదవ లేదు. కానీ ఇరాన్‌లో ఆయతుల్లా ఖొమైనీ ఏలుబడి తర్వాత అక్కడ షియాల ఇస్లామిక్ రాజ్యం ఏర్పడ్డాకే ఆ దేశానికి సున్నీ మెజారిటీ పాకిస్తాన్‌తో సమస్యలు బయల్దేరాయి. అటు పాకిస్తాన్ ఆర్థికంగా దివాలా తీసిన స్థితిలో వుండగా, ఇటు ఇరాన్ అమెరికా విధించిన ఆంక్షలతో ఊపిరాడకుండా వుంది. ఇలాంటి గడ్డు స్థితిలో అక్కడ తక్షణం యుద్ధం తలెత్తే ప్రమాదం వుండకపోవచ్చు. అలాగని ఆ రెండు దేశాలూ ఒక అంగీకారానికి రాకపోతే ఏమైనా జరగొచ్చు. వాస్తవానికి ఇజ్రాయెల్ అస్తిత్వా నికి ఏ బెడదా లేకుండా చేయటానికీ, పశ్చిమాసియాలో తన పట్టు జారకుండా చూసుకొనేందుకూ అమెరికా చేయని ప్రయత్నమంటూ లేదు. పాలస్తీనా విషయంలో 1973 వరకూ ఏకతాటిపై ఉన్న అరబ్ దేశాలూ, ఇతర ముస్లిం దేశాలూ ఆ తర్వాత కాలంలో పరస్పరం విభేదించుకోవటంలో అమె రికా పాత్ర తక్కువేమీ కాదు.

1979లో ఇజ్రాయెల ఈజిప్టు మధ్య సయోధ్య కుదిర్చిన మాదిరిగానే 1994లో జోర్డాన్‌తో, ఈమధ్య యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా, మొరాకోలతో ఇజ్రా యెల్‌కు సఖ్యతను ఏర్పర్చింది కూడా అమెరికాయే. మరోపక్క సిరియాలో బషర్ అల్ అసద్‌తో, యెమెన్‌లో హౌతీలతో, గాజాలో హమాస్, ఇస్లామిక్ రెసిస్టెన్స్ ఫ్రంట్‌లతో, లెబనాన్‌లో హిజ్‌బొ ల్లాతో జట్టుకట్టి అమెరికా అనుకూల ఫ్రంట్‌కు ప్రత్యామ్నాయాన్ని రూపొందించటంలో ఇరాన్ చాన్నాళ్లుగా బిజీగా వుంది. ఇజ్రాయెల్‌కు దగ్గరైన దేశాల్లో చాలా భాగం సున్నీ ఆధిపత్యంలోనూ, ఇరాన్ కూడగడుతున్న దేశాలు షియా ప్రాబల్యంలోనూ ఉండటం యాదృచ్ఛికం కాదు. ఈమధ్యలో చైనా ఏడెనిమిదేళ్లుగా జరుపుతున్న మధ్యవర్తిత్వం ఫలించి నిరుడు మార్చిలో ఇరాన్ సౌదీ మధ్య చర్చలు మొదలయ్యాయి.

ఏదీ కారణం లేకుండా మొదలు కాదు. విస్తరించదు. బలూచిస్తాన్‌లో ముస్లిం మైనారిటీల సమస్యలను పరిష్కరించటంలో ఇరాన్, పాకిస్తాన్ రెండూ వైఫల్యం చెందటం వల్లే ఆ ప్రాంతం చాన్నాళ్లుగా భగ్గుమంటోంది. బలూచిస్తాన్‌లో అటు షియాలూ, ఇటు సున్నీలూ ఉన్నా జాతి, తెగల పరంగా ఆ వర్గాలమధ్య ఎన్నో వ్యత్యాసాలున్నా ఆ ప్రాంత సంస్కృతి, సంప్రదాయాలూ, భాష వగైరాల్లో అక్కడి ప్రజల తీరుతెన్నులే వేరు. తాము అటు ఇరాన్‌కూ, ఇటు పాకిస్తాన్‌కూ చెంద బోమని, తమది ప్రత్యేక విధానమని వారి వాదన. స్వతంత్ర సిస్తాన్ బలూచిస్తాన్ ఏర్పాటులోనే తమ భవిష్యత్తు ముడిపడివున్నదని అక్కడి పౌరులు భావిస్తుంటారు. ఈ మైనారిటీల మనోభావా లను సకాలంలో గుర్తించి, సరిచేసేందుకు ప్రయత్నించివుంటే మిలిటెంట్ సంస్థల ప్రభావం అక్కడ వుండేది కాదు. కానీ అటు ఇరాన్, ఇటు పాకిస్తాన్ అణిచివేతనే నమ్ముకున్నాయి.

పైగా మీ మెతక దనంవల్లే సమస్య ముదిరిందని పరస్పరం ఆరోపించుకుంటున్నాయి. తాజా ఇరాన్ దాడుల వెనక పశ్చిమాసియా ఘర్షణలను విస్తరించాలన్న ఆలోచనలున్నాయని కొందరు విశ్లేషకులు అనుమానిస్తు న్నారు. కరోనా మహమ్మారి, రష్యా ఉక్రెయిన్ ఘర్షణలు ఇప్పటికే ప్రపంచాన్ని పీకల్లోతు సంక్షోభంలో కూరుకుపోయేలా చేశాయి. రష్యానూ, ఇజ్రాయెల్‌నూ అదుపు చేసేందుకు ప్రయత్నించాల్సిన తరుణంలో మరో సంక్షోభాన్ని పెంచటం క్షమార్హం కానిది. కనుకనే పాకిస్తాన్, ఇరాన్ రెండూసంయమనం పాటించి చర్చలకు సిద్ధపడాలి. ఆ ప్రాంత మైనారిటీల మనోభావాలేమిటో తెలుసు కుని పరిణతితో ఆలోచిస్తే శాశ్వత పరిష్కారం అసాధ్యం కాదని గుర్తించాలి.

# ప్రజల్లో ఒకే ఒక్కడు.. ఎమ్మెల్యే కన్నబాబురాజు

- తనయుడైన , తండ్రి అయిన గెలుపు గ్యారెంటీ
- కన్నబాబురాజుని కాదని కొత్తవారికి ఇస్తే కష్టమే
- 2019లో ఎమ్మెల్యే స్థాయి నాయకులు ఏకమైన పద్మవ్యూహాన్ని ఛేదించి గెలిచారు




అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : యలమంచిలి నియోజకవర్గంలో మంచిపట్టు నాయకుడు ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు (కన్నబాబురాజు)కు ప్రత్యేక గుర్తింపుతో పాటు సొంత నాయకులు ఉన్నారు . ఈసారి కూడా యలమంచిలి నియోజవర్గ వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే కన్నబాబురాజుకు లేదా తనయుడు సుకుమార్ వర్మకి టికెట్టు ఇస్తే గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు భావిస్తున్నారు . కన్నబాబు రాజును కాదని కొత్తవారికి టికెట్ ఇస్తే వైసీపీ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

నిత్యం ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ పార్టీ అభివృద్ధికి ఎమ్మెల్యే కన్నబాబురాజు బాటలు వేస్తున్నారు. రాష్ట్రంలో అమలవుతున్న గడపగడప కార్యక్రమం ఇప్పటికే ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రజలను సమస్యలు తెలుసుకొని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి యోగక్షేమాలను తెలుసుకుంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. ప్రతి చిన్న, పెద్ద కార్యక్రమాలకు హాజరవుతూ ప్రతి కార్యకర్తలను కలుపుకుపోతున్నారు. సామాన్యుడు ఫోన్ చేస్తే స్పందిస్తారు, ప్రజల్లో కూడా కన్నబాబుకు సీటు రావాలని కోరుకుంటున్నారని పరిశీలకులు అంటున్నారు . స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలను , సర్పంచ్ లను పూర్తిస్థాయిలో గెలిపించి తన సత్తా చాటారు . 2019 లో ఎమ్మెల్యే స్థాయి నాయకులంతా కలిసి ఓడించాలని ప్రయత్నం చేసిన, జగన్ ఆశీర్వాదంతో కన్నబాబురాజు ఆ పద్మవ్యూహాన్ని ఛేదించి ఎమ్మెల్యేగా గెలిచి దట్ ఈజ్ కన్నబాబురాజు అనిపించుకున్నారు. పోటీ చేసి గెలవడానికి చక్కటి ప్రణాళికతో వ్యూహాత్మక అడుగులు వేసి గెలుస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కన్నబాబు విజయాన్ని ఎవరు ఆపలేరు అన్నది ఇప్పుడున్న టాక్ . పార్టీ అధినేత వివిధ మార్గాల్లో జరిపిస్తున్న ప్రైవేట్ సంస్థల సర్వేల నివేదికల్లో ప్రజలు కన్నబాబురాజుకి సానుకూలంగా ఉన్నట్లు సమాచారం.

# శోభాయాత్రను జయప్రదం చేయండి

### - పనసలవలస పీఠాధిపతి రంగనాథం




రాజాం (విజయభాను న్యూస్) : శోభాయాత్రను జయప్రదం చేయాలని శ్రీ వైష్ణవ ఆచార్య పీఠాధిపతి రంగనాథం గారు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కోదండ రామ ఆలయంలో శోభాయాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22న అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగారాజాం లో ఠాణా వీధిలో ఉన్న విష్ణు కోవెల నుండి అమ్మవారి గుడి సమీపంలో ఉన్న శ్రీ కోదండ రామాలయం వరకు శోభాయాత్ర నిర్వహించు చున్నాము. భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నాము. ఈ సమావేశంలో హిందూ ధార్మిక సంస్థలు ప్రతినిధులు కొత్తా సాయి ప్రశాంత్ కుమార్, ఉమాపతి శేషు గురుస్వామి, కొవ్వాడ అప్పలనాయుడు, శెట్టి శ్రీనివాసరావు, మహంతి సత్యనారాయణ, వాకచర్ల పైడిరాజు, నీలకంఠేశ్వర యాదవ్, అర్చకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కవి సమయం

## కర్మ ప్రారబ్ధం

ఆరతార మూర్తులకు సైతం
కర్మ ప్రారబ్ధం తప్పదు
సంచిత, పురాకృత కర్మల
ఫలితం తప్పించుకొనుట అసాధ్యం
సుఖదుఃఖముల యందు సమదృష్టి
సర్వజీవ, సర్వమానవ సమానత్వ భావన
శృతి మించిన రాగద్వేషాదులు త్యజించుట
మన జీవన ప్రథమ కర్తవ్యం
సాదభావన, కర్మఫలములు త్యజించుట
తామరాకు పై నీటిబొట్టు జీవనం
ఈశ్వరార్పణ బుద్ధితో కర్మాచరణ
జనుల సేవతో జీవితాన్ని గడపడమే
జనార్ధనుని సేవ అన్నది ఆర్యోక్తి

...కవితా రచన
సి.ప్రతాప్

# పంచాంగం

ఏకాదశి రా.9.20
రోహిణి తె. 5.41 రా.వ.9.44ల11.19

ఆదివారం
21-01-2024

a **మేషం** : విద్యార్థులకు దూర ప్రాంతాల్లో ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా ఏ చిన్న అవకాశం దొరికినా సద్వినియోగం చేసుకోవటం మంచిది. వృత్తుల వారికి అన్ని విధాలా కలిసిరాగలదు. పాతమిత్రుల కలయిక కొత్త అనుభూతినిస్తుంది.

b **వృషభం** : వైద్యులకు శస్త్రచికిత్స చేయునపుడు మెళుకువ అవసరం. ధన వ్యయం, చెల్లింపులలో మెలకువ వహించండి. కాంట్రాక్టర్లు, బిల్డర్లకు నిర్మాణ పనులలో ఊహించని చికాకు లెదుర్కోవలసి వస్తుంది. సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం.

c **మిథునం** : ఆకస్మికంగా ప్రయాణాలు వాయిదాపడతాయి. స్త్రీలకు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. భాగస్వామికుల మధ్య కొత్త విష యాలు చర్చకు వస్తాయి. లీజు, ఏజెన్సీలు, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. విద్యార్థి నులకు ప్రేమ వ్యవహారాల్లో భంగపాటు తప్పదు. మిత్రులను కలుసుకుంటారు.

d **కర్కాటకం** : రియల్ ఎస్టేట్ రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. గతంలో నిలిపివేసిన పనులు పునఃప్రారంభిస్తారు. ఖర్చులు పెరి గినా ప్రయోజనకరంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్తి పంప కాలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారాల్లో పెరిగిన పోటీని తట్టుకోవటానికి బాగా శ్రమించాలి. ఆలయాలను సందర్శిస్తారు.

e **సింహం** : సాంఘిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మీ పనుల సాను కూలతకు పలుమార్లు తిరగవలసి ఉంటుంది. బ్యాంకు నుంచి పెద్దమొత్తంలో నగదు డ్రా చేసే విషయంలో జాగ్రత్త అవసరం. పాత వస్తువులను కొంటే ఇబ్బందులు తప్పవు.

f **కన్య** : రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. మీ సమర్థతపై ఎదుటివారికి విశ్వాసం ఏర్పడుతుంది. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయల వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. దుబారా ఖర్చులు అధికం.

g **తుల** : రావలసిన ధనం చేతికందడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరుతుంది. స్త్రీల పట్టుదల వల్ల కుటుంబ సౌఖ్యం అంతగా ఉండదు. దంపతుల మధ్య అన్యోన్యత నెలకొంటుంది. హోటల్, కేటరింగ్ రంగాల్లో వారు పనివారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఒకానొక సందర్భంలో మిత్రుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది.

h **వృశ్చికం** :నిత్యావసర వస్తు వ్యాపారులకు స్టాకిస్టులకు పురోభివృద్ధి. బంధువుల రాక వల్ల మీరు కొంత అసౌకర్యానికి లోనవుతారు. దైవ సేవా కార్య క్రమంలో చురుకుగా పాల్గొంటారు. కోర్టు వ్యవ హారాలు కొత్త మలుపు తిరుగు తాయి. మీ మాటే నెగ్గాలన్న పంతం విడ నాడండి.

i **ధనుస్సు** : స్త్రీలు కుటుంబ పరిస్థితులతో సర్దుకుపోవడం క్షేమ దాయకం. నూతన పరిచయాలు మీ పురోభివృద్ధికి నాంది పలుకుతాయి. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ఉపాధ్యాయులు విశ్రాంతికై చేయు యత్నాలు వాయిదా పడ తాయి.

j **మకరం** :మనశ్శాంతి కోసం కొన్ని విషయాల్లో సర్దుకు పోవటం క్షేమదాయకం. మీ సంతానం అత్యుత్సాహాన్ని అదుపులో ఉంచటం మంచిది. స్త్రీలకు పనివారితో ఒత్తిడి, చికాకులు తప్పవు.

k **కుంభం** : మీ ఏమరుపాటుతనం వల్ల పత్రాలు విలువైన వస్తువులు చేజారిపోయే ఆస్కారం ఉంది. రాజకీయాలలో వారికి ప్రత్యర్థులు పెరుగు తున్నారు అని గమనించండి. ప్రముఖుల కలయికతో పనులు సానుకూల మవుతాయి.

L **మీనం** : ఉపాధ్యా యులకు అదనపు బాధ్యతలు, పనిభారం వంటి చికాకులు తప్పవు. స్త్రీలపై శకునాలు, చుట్టుపక్కల వారి వ్యాఖ్యలు తీవ్ర ప్రభా వం చూపుతాయి. కాంట్రాక్టర్లకు రావలసిన బిల్లుల వసూలులో ప్రయాసలను ఎదుర్కొంటారు.

# స్వామి కన్నా నామమే మిన్న

## సంకీర్తన



అయోధ్యా నగరంలో శ్రీరామచంద్ర భగవానుడు రాజ దర్బారులో విరాజిల్లుతున్నాడు. దేవర్షి నారదుడు, విశ్వా మిత్రుడు, వశిష్ఠాది మహర్షులెందరో ఉన్న ఆ సభలో ఒక ధార్మిక విషయం మీద చర్చ కొనసాగుతోంది. ఉన్నట్టుండి నారద మహర్షిభగవంతుడు గొప్పవాడా? భగవన్నామం గొప్పదా? అన్న సమస్యను లేవనెత్తాడు. దానిపై అక్కడ వాగ్వివాదం చెలరేగింది. కాలం గడుస్తున్నదే గాని ఋషి గణం ఒక నిర్ణయానికి రాలేకపోయారు. అదే సమయంలో హనుమంతుడు ఆ సభలోకి అడుగుపెట్టాడు. అతన్ని చూడగానే దేవర్షి మదిలో ఓ ఆలోచన మెరిసింది. వెంటనే ఆయన వాయు పుత్రుని వద్దకెళ్ళి, మహావీరా! ఇప్పుడు నీవు శ్రీరామునితోబాటు ఋషి వర్యులందరికీ నమస్కరించు. ఒక్క విశ్వామిత్రునికి మాత్రం నమస్కరించవద్దు. కారణం తర్వాత చెబుతాను అన్నాడు. నారదుని మాట కాదనలేక ఆయన చెప్పినట్టు చేశాడు హనుమ. విశ్వామిత్ర మహర్షి మనస్సు చివుక్కుమంది. అది కనిపెట్టిన నారదుడు ఒక్క అంగలో విశ్వామిత్రుని చెంత చేరి, మహర్షీ! హనుమంతునికి ఎంత గర్వమో చూశారా? నిండు సభలో మీకు తప్ప అందరికీ నమస్కరించాడు. మీరు తక్షణం అతడిని శిక్షింపజేయాలి! అన్నాడు.

దాంతో విశ్వామిత్రుడు అగ్నిహోత్రుడయ్యాడు.

ఆయన శ్రీరాముని సమీపించి, రాజా! నీకళ్ళెదుటే ఆంజనేయుడు నన్ను ఘోరంగా అవమానించాడు. కనుక రేపు సూర్యుడు అస్తమించే లోగా నీ చేతులతో అతనికి మరణదండన విధించాలి! అని ఆజ్ఞాపించాడు. శ్రీరాముడు నిశ్చేష్టుడయ్యాడు... అనన్య భక్తుడైన మారుతికి మరణదండన విధించడమా?... ఇది తనకు సాధ్యమయ్యే పనేనా... ఏమిటీ సంకట పరిస్థితి?... చాలాసేపు మథనపడి చివరకు గురువాజ్ఞ పాటించక తప్పదని నిర్ణయించుకున్నాడాయన. ఈ విషయం కొద్దిసేపట్లోనే నగరమంతా వ్యాపించింది. హనుమంతునికి మహాదుఃఖం కలిగింది. నారదుని చూస్తూ దేవర్షీ! మీరు చెప్పినట్టు చేసినందుకు ఇదా ఫలితం? భగవానుడు రేపు నన్ను వధిస్తాడు. ఇప్పుడు నేనేం చెయ్యాలి? అన్నాడు రుద్ధమైన కంఠంతో. అప్పుడు నారదుడు హనుమంతా! భయపడకు.


రేపు బ్రహ్మ ముహూర్తంలో సరయూ నదిలో స్నానంచేసి, చేతులు జోడించి శ్రీరామ జయ రామ జయ జయ రామ అని జపించు. విశ్వాస పూర్వకంగా చెబుతున్నాను. నీకెటువంటి ప్రమాదం జరగదు! అని అభయమిచ్చాడు. మరునాడు సూర్యోదయానికి పూర్వమే హనుమంతుడు సరయూ నదీ తీరానికి వచ్చాడు. స్నానమాచరించి నారద మహర్షి చెప్పిన విధంగా రామనామాన్ని జపించసాగాడు. జరగబోయే సంఘటన తిలకించడానికి మహర్షులతోబాటు అశేష జనం అక్కడికి వచ్చారు. శ్రీరాముడు హనుమంతునికి కొంత దూరంలో నిలబడి, కరుణార్ద్ర దృష్టితో చూస్తూ, అనిచ్ఛాపూర్వకంగానే అతడిపై బాణాలను వర్షింప సాగాడు. అలా సూర్యాస్తమయం వరకూ శ్రీరాముడు బాణాలు వర్షింపజేస్తున్నా ఏ ఒక్కటీ శ్రీ రామనామం జపిస్తున్న మారుతిని బాధించలేకపోయింది. కుంభకర్ణాది మహారాక్షసులను వధిం చడంలో ఉపయోగించిన భయంకరాస్త్రాలు కూడా నిరుప యోగమయ్యాయి.

ఇలా కాదని శ్రీరామ భగవానుడు బ్రహ్మాస్త్రాన్ని ఎత్తాడు. హనుమ చిరునవ్వుతో శ్రీరాముని చూస్తూ ఆత్మసమర్పణ చేసి, పూర్ణభావంతో ఆయన నామాన్ని జపిస్తూ స్థిరచిత్తంతో నిలబడి పోయాడు. పరిస్థితి గమనించిన నారదుడు విశ్వామిత్రుని చూస్తూ, మహర్షీ! ఇక మీరు మారుతిపై కోపాన్ని ఉపసంహరించుకొని బ్రహ్మాస్త్ర ప్రయోగాన్ని నివారించండి. ఇప్పటికే శ్రీరాముడు అలసి పోయి ఉన్నాడు. ఇక్కడున్న అశేష జనవాహినితో పాటు మీరుకూడా శ్రీరామ నామ మహిమను ప్రత్యక్షంగా చూశారు కదా! అన్నాడు చిరుదర హాసంతో. భగవంతుని కంటే భగవన్నామమే మిన్న అయి నదని విశ్వామిత్రునితోపాటు అక్కడున్న యావన్మందికీ అర్థమైంది. అది నిరూపించడానికే నారదుడీ గొడవను సృష్టించాడని తేట తెల్లమైంది... విశ్వామిత్రుడు శ్రీరాముని చేత బ్రహ్మాస్త్ర ప్రయోగాన్ని విరమింపజేశాడు. ఆనందంతో వచ్చి వాయుపుత్రుడు తన ప్రభువు చరణకమలాలపై వ్రాలిపోయాడు. పిమ్మట విశ్వామిత్రునికి ప్రణమిల్లాడు. ప్రసన్న వదనంతో విశ్వామిత్ర మహర్షి హనుమను ఆశీర్వదించి- సంపూర్ణ శ్రద్ధాభక్తులతో శ్రీరామనామాన్ని జపించేవారికి సర్వపాపాలు హరించబడతాయనీ, సకల శుభాలు కలుగుతాయని ప్రవచించాడు. అందుకే అడుగడుగునా ఈ కలియుగంలో పాపా రాశులే కనబడుతున్నా సరే శ్రీరామ నామాన్ని జపిస్తే చాలు ఆ పాపరాశులు మనలను అంటవు. నిరంతరమూ రామనామంతో మనసు, తనువు పులకించేలా జపం చేయగలగాలి. సరే ఎపుడైనా భగవంతుని నామాన్ని మాత్రం వదలరాదు.




# బరువు తగ్గించే రాగి అంబలితో ఎన్నో లాభాలు..!

**ధాన్యపు గింజలైన రాగుల్లో ఎన్నో రకాల పోషక పదార్థాలు ఉంటాయి. అవి మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే రాగులతో తయారు చేసే అంబలిని తాగడం వల్ల మనకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ప్రధానంగా బరువు తగ్గుతారు. ఇంకా చాలా లాభాలే ఉన్నాయి. ఈ క్రమంలో రాగి అంబలిని ఎలా తయారు చేయాలో, దాంతో మనకు ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.**



రాగులను కొంత పరిమాణంలో తీసుకుని వాటిని కొన్ని గంటల పాటు నీటిలో నానబెట్టాలి. అనంతరం వాటిని శుభ్రమైన వస్త్రంలో కట్టి మళ్లీ కొన్ని గంటల పాటు ఉంచితే అవి మొలకెత్తుతాయి. కొన్ని సార్లు రాగులు మొలకెత్తడం ఆలస్యం కూడా అవచ్చు. అయినా కొంత సేపు నిరీక్షించి మొలకెత్తిన రాగులను సేకరించాలి. వాటిని బాగా ఎండబెట్టి దంచి పొడి చేయాలి. ఆ పొడిని కొంత నీటిలో వేసి బాగా ఉడికించాలి. దీంతో జావ తయారవుతుంది. ఇందులో అవసరం అయితే జీడిపప్పు, పల్లీలు, కిస్మిస్, తేనె వంటివి కలుపుకోవచ్చు. లేదంటే ఉప్పు, కారం కూడా కలపవచ్చు. అలా కలుపగా వచ్చేదే రాగి అంబలి. దీన్ని నిత్యం తాగితే మన శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది.

1. రాగి అంబలి శరీరానికి మంచి బలాన్ని ఇస్తుంది. రోజంతా శరీరానికి కావల్సిన శక్తి, పోషకాలు రాగి అంబలి ద్వారా అందుతాయి. దీంతో ఎక్కువ సేపు పనిచేయవచ్చు. రోజంతా ఉత్సాహంగా ఉంటుంది.

2. ఎదిగే పిల్లలకు దీనిని ఇవ్వడం వల్ల శక్తివంతంగా తయారవుతారు. చదువుల్లో బాగా ప్రతిభను కనబరుస్తారు. మెదడు చురుగ్గా ఉంటుంది.

3. రాగి అంబలికి చలువ చేసే గుణం ఉంది. దీంతో శరీరంలో ఉండే అధిక వేడిని తగ్గించుకోవచ్చు.

4. ఒక గ్లాస్ రాగి అంబలి తాగినా చాలా సేపు ఆకలి వేయదు. దీంతో కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆహారం ఎక్కువగా తినాలనిపించదు. ఇది బరువు తగ్గాలనుకునే వారికి మేలు చేస్తుంది. స్థూలకాయం ఉన్న వారు రాగి అంబలి తాగితే వేగంగా బరువు తగ్గవచ్చు.

5. ప్రతి రోజూ ఉదయం చేసే సాధారణ అల్పాహారానికి బదులుగా రాగి అంబలి తాగితే దాంతో మనం రోజంతా యాక్టివ్‌గా ఉండవచ్చు. శారీరక ద ృఢత్వం చేకూరుతుంది.

6. బీపీ, షుగర్ నియంత్రణలోకి వస్తాయి. రక్తస్రావం జరుగుతున్న వారికి రాగి అంబలి తాగిస్తే స్రావం ఆగిపోతుంది.

7. రాగి అంబలిని నిత్యం తాగుతుంటే పురుషుల్లో వీర్యం వ ృద్ధి చెందుతుంది.

# అనారోగ్య సమస్యలను మటుమాయం చేసే నువ్వుల నూనె...

**ఇప్పుడంటే అన్నీ రిఫైన్డ్ నూనెలు వచ్చాయి కానీ ఒకప్పుడు మన వాళ్లు గానుగల్లో ఆడించిన నూనెలనే ఎక్కువగా వాడేవారు. అలాంటి నూనెల్లో నువ్వుల నూనె కూడా ఒకటి. తెల్లనివి, నల్లనివి అని రెండు రకాలుగా ఈ నువ్వులు ఉంటాయి. వీటి నుంచి తీసే నూనెలో ఎన్నో రకాల పోషక పదార్థాలు ఉంటాయి. మన శరీరానికి అవసరమైన విటమిన్ ఇ, కాల్షియం, జింక్, ఐరన్, థయామిన్, ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు, ప్రోటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు నువ్వుల నూనెలో మనకు పుష్కలంగా లభిస్తాయి. ఈ క్రమంలో నువ్వుల నూనెను నిత్యం మన ఆహారంలో భాగం చేసుకుంటే కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.**



1. నువ్వుల నూనెలో విటమిన్ ఇ, బిలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని సంరక్షించడమే కాదు, అన్ని రకాల చర్మ సమస్యలను దూరం చేస్తాయి. నువ్వుల నూనెను తరచూ వాడడం వల్ల ముఖం కాంతివంతమవుతుంది. చర్మం మ ృదువుగా మారుతుంది.

2. నిత్యం స్నానం చేసే ముందు చిన్న పిల్లలకు నువ్వుల నూనెతో మర్దనా చేస్తే వారి శరీరం బాగా ఎదుగుతుంది. మెదడు పదునుగా మారుతుంది. చిన్నారుల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. ఈ నూనెలో ఉండే పోషకాలన్నీ పిల్లలకు లభిస్తాయి. అయితే పెద్దలు కూడా స్నానానికి ముందు నువ్వుల నూనెతో మర్దనా చేసుకోవచ్చు.

3. నువ్వుల నూనెలో ఒమెగా-3,6 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి బీపీని తగ్గిస్తాయి. శరీరంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్ నిల్వలను తగ్గిస్తాయి.

4. కాపర్, ఇతర పవర్‌ఫుల్ యాంటీ ఆక్సిడెంట్లు నువ్వుల నూనెలో ఉంటాయి. దీంతో ఇవి కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి.

కొద్దిగా నువ్వుల నూనెను తీసుకుని కొంచెం వేడి చేసి మోకాళ్లపై రాసుకుంటే నొప్పులు, వాపులు తగ్గిపోతాయి.

5. పైన చెప్పిన విధంగా నువ్వుల నూనెను శరీరంపై కొవ్వు ఉన్న ప్రాంతాల్లో రాస్తే అధికంగా ఉన్న కొవ్వు కరిగిపోతుంది.

6. నువ్వుల నూనెలో ఉండే పోషకాలు ఎముకలకు ద ృఢత్వాన్ని ఇస్తాయి. రక్తనాళాలను శు భ్రం చేస్తాయి. శ్వాసకోశ సమస్యలను దూరం చేస్తాయి.

7. మధుమేహ వ్యాధి గ్రస్తులు నిత్యం 2 టేబుల్ స్పూన్ల మోతాదులో నువ్వుల నూనెను ఏవిధంగానైనా తీసుకుంటే వారి శరీరంలోని రక్తంలో ఉండే చక్కెర స్థాయిలు తగ్గుముఖం పడతాయి. దీని వల్ల షుగర్ నియంత్రణలో ఉంటుంది.

8. నువ్వుల నూనెతో తలకు మర్దనా చేస్తే జుట్టు బాగా పెరుగుతుంది. వెంట్రుకలు రాలడం తగ్గుతుంది. చుండ్రు సమస్య పోతుంది.

# చిన్నారుల్లో డిప్రెషన్



ఒకే ఇంట్లో ఉండే ఇద్దరు పిల్లల్లో ఒకరిని ఒకలా, మరొకరిని ఇంకోలా చూస్తే వారిలో ఆత్మ న్యూనతా భావం పెరుగుతుందని పరిశోధకులు అంటున్నారు. ముఖ్యంగా చిన్నతనంలో పిల్లల మధ్య వారి తెలివితేటల విషయంలో ఉన్న తేడా పట్ల తల్లిదండ్రులు ఎంత సమతూ కంతో వ్యవహరిస్తే అంత మంచిది. ఇలా వారి మధ్య ఉండే తేడాలను పదేపదే ప్రస్తావించి వారిపై మానసిక ఒత్తిడి తెస్తే మాత్రం ఆ భావన ఆ పిల్లల్లో పెరిగి తామెం దుకూ పనికిరామన్న ఆత్మ న్యూనతకు దారి తీస్తాయి. ఈ బీజాలను నాటేది వేరెవరో కాదు...స్వయానా తల్లిదండ్రులే. దాని వల్ల పిల్లలు పెద్దయ్యాక వారి మధ్య ప్రేమానురాగాలు పెంపొందడానికి బదులుగా ఈర్ష్య, అసూయలు వెల్లువెత్తుతాయి. ఇదే ఆత్మన్యూనతా భావంగా స్థిరపడుతుంది. ఈ ఆత్మన్యూనతా భావం అనేది ఒక వ్యక్తి జీవితంలో వారి చిన్నతనంలోనే తల్లిదండ్రులు ఇతర పెద్దల అజాగ్రత్తవల్ల, బాఎధ్యతా రహితమైన వ్యాఖ్యల వల్ల వారి మస్తిష్కంలో నాట బడ తాయి. దాని ప్రభావం మనిషి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసిగాని వదలదు. పెద్దలు పిల్లలను తోటి పిల్లలతో పోల్చి మాట్లాడడం లాంటి పొరపాటు చేస్తుంటారు. ఆ మాటలకు ఆ లేత హృదయాలు ఎంతగా గాయ పడతాయో చెప్ప లేము.

ఇక ఆడపిల్లలైతే రూపలావణ్యాలతో అక్కతో, చెల్లితో పోల్చి వారు బాధపడేలా చేస్తారు. రంగులో ఆ పిల్లలను పోల్చి బాల్యం లోనే నల్ల పిల్ల అని ముద్ర వేస్తారు. పొట్టివారైతే పొట్టిపిల్ల అని అంటూ ఆ భావన వారిలో కలిగేలా చేస్తారు. ఇలాంటి మాటల వల్ల ఆ పిల్లల్లో ఆత్మన్యూనతాభావం క్రమంగా పెరిగి బాధను ఎవరికీ చెపలేక తమలో తామే కుంగిపోతుంటారు.

# మహిమాన్వితం.. శివగంగ ఆలయం



పద్మాకారంలో ఆలయం. కింద గం గమ్మ.. మధ్యన రాజరాజేశ్వరి మాత..ఆ పైన త్రినేత్రుడు కొలువుదీరిన మహాదుతేమైన చోటు. చుట్టూ పద్మరేకుల్లా చిన్నచిన్న శివాలయాలు.., రావి, వేప, మేడి చెట్లు అల్లుకొని త్రివ ృక్షమై బాసిల్లుతున్న ప్రాంతం..అదే మహేశ్వరంలోని శివగంగ రాజరాజేశ్వరస్వామి ఆలయం. కాకతీయుల కాలంలో నిర్మాణమైన ఈ ఆల యం దినదినాభివ ృద్ధి చెందుతూ..భక్తుల కొంగుబంగారమై అలలారుతోంది. ఈకోవెల 6తేదీ నుంచి శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతోంది. - మహేశ్వరం

కాకతీయుల కాలంలో రాజరాజేశ్వరస్వామి ఆలయం నెలకొల్పడంతో ఈ గ్రామానికి మహేశ్వరం అని పేరు వచ్చింది. శివగంగలో కొలువుదీరిన ఈ ఆలయం సందర్శకులను ఇట్టె కట్టిపడేస్తుంది. ఈ ఆలయ నిర్మాణం పద్మాకారంలో ఉంటుంది. దీనిచుట్టూ శ్రీహరిహరేశ్వరుడు, శ్రీమల్లీశ్వరుడు, శ్రీఅవిముక్తేశ్వరుడు, శ్రీఅఘోరేశ్వరుడు, శ్రీఅమరేశ్వరుడు, శ్రీఅమ ృతేశ్వరుడు, శ్రీగంగాధేశ్వరుడు, శ్రీఇష్టకామేశ్వరుడు, శ్రీముకేశ్వరుడు, శ్రీకాళహస్తీశ్వరుడు, శ్రీఏకాంబేశ్వరుడు, శ్రీమణికరి?కేశ్వరుడు, శ్రీమహానందీశ్వరుడు, శ్రీఅమరావతీశ్వరుడు, శ్రీకాశీపతీశ్వరుడు, శ్రీమంగళగౌరీశ్వరుడు ఆలయాలు పదరేకుల్లా ఉంటాయి.

ఆలయంలోని అష్టాదశంగా (18 సంఖ్య వచ్చేలా) నిర్మించడం విశేషం. సహాజంగా శివుడి తలపై గంగ ఉంటుంది. ఇక్కడ మాత్రం గంగలోనే శివుడు ఉండడంతో ఆయన కింది భాగంలోనే రాజేశ్వరీ దేవి విగ్రహాన్ని ప్రతిషి'ంచారు. ఈ శివగంగలో స్నానమాచరిస్తే వారి దోషాలు పోతాయని భక్తుల నమ్మకం.

**చరిత్రకు నిలువుటద్దం గడికోట**

కాకతీయుల కాలం నాటి చరిత్రకు నిలువుటద్దంగా ఆలయం పక్కనే గడికోట నిర్మాణం నేటికీ నిలిచి ఉంది. కొంత శిథిలావస్థకు చేరినప్పటికీ కోటలోని కట్టడాలు నేటికి సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. గడికోట చుట్టూ ఆర్చ్‌లతో పాటు మధ్యలో ఉన్న కొలనును అదుతేంగా నిర్మించారు.

**మహత్యం..త్రివ ృక్షం...:**

ఆలయం ముందున్న చెట్టుకు ఓ చరిత్ర ఉంది. రావి, వేప, మేడి చెట్లు ఒకేచోట పెరగడంతో దీన్ని తివ ృక్ష చెట్టుగా పిలుస్తారు. పిల్లలు కానివారు ఈ చెట్లకు కొత్త కొబ్బరికాయ కట్టితే పిల్లలు పుడుతారని నమ్మకం. ఈవ ృక్షం కిందనే నాగేంద్రాలయం ఉంది.


**శివగంగకు దారి ఇలా..:**

ఆలయం హైదరాబాద్ నుంచి 25 కిలో మీటర్లు దూరంలో ఉంటుంది. ఫలక్‌నుమా, మిధాని, షాద్‌నగర్, ఇబ్రహీంపట్నం, రాజేంద్రనగర్ డిపోల నుంచి బస్సు సౌకర్యం ఉంది. జూబ్లీబస్ స్టేషన్ నుంచి మహేశ్వరానికి 253/ 90కె, చార్మినార్ నుంచి 253 ఎం, 253 కె, 253 టి, 253 హెచ్, సికింద్రాబాద్ నుంచి 8ఎ/ 253ఎం. జూబ్లీహిల్స్ నుంచి 253 ఎం, బస్సులు ఎక్కాలి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కొండాపూర్ ప్రాంతాల నుంచి వచ్చే వారు ఔటర్‌రింగ్ రోడ్డు మీది నుంచి తుక్కుగూడ వరకు వచ్చి శ్రీశైలం రహదారి మీదుగా మహేశ్వరం గేట్ కమాన్ నుంచి ఆలయానికి చేరుకోవచ్చు.

**ఆలయ చరిత్ర...**

తానీషా నవాబుల వద్ద పని చేసిన అక్కన్న మాదన్నలు 1672లో వారి పర్యటనలో భాగంగా శిథిలావస్థలో ఉన్న ఈ ఆలయాన్ని పునరుద్ధరించారు. అప్పటి రాజధాని గోల్కొండ కోటకు పశ్చిమ భాగాన 37 కిలో మీటర్ల దూరంలో ఈ దేవాలయం ఉంది. శంషాబాద్ మండలంలోని చిన గోల్కొండ, పెద్ద గోల్కొండ గ్రామాల మీదుగా అక్కన్న ,మాదన్నలు ఇక్కడికి చేరుకునేవారట.

మహేశ్వరం ఆలయంతో పాటు సమీపంలోనే కోదండరామస్వామి ఆలయం, శివగంగ పుష్కరిణి, విషు? భగవాన్, ఆంజనేయస్వామి ఆలయాలను సైతం అక్కన్న మాదన్నలు నిర్మించినట్లు ప్రతీతి . ఎనిమిదేళ్ల కాలంలో వీటి నిర్మాణం పూర్తయినట్లు చరిత్ర చెబుతోంది. 1677లో ఈ ఆలయం పునర్‌నిర్మాణంలో ఉన్నప్పుడు శ్రీశైలం దర్శనానికి వెళ్లిన శివాజీ కూడా రాజరాజేశ్వరస్వామిని దర్శించుకొని వెళ్లినట్లు చరిత్ర చెబుతుంది. 1687లో ఔరంగజేబు దాడిలో గుడిని ధ్వంసమైనట్లు చెబుతుంటారు.




# ఆహారంతో ఆరోగ్యం



ఆహారంలో ప్రోటీన్లు తక్కువగా ఉంటే ఆకలి ఎక్కువగా అవుతుంది. 20 శాతం ప్రోటీన్లు ఉన్న భోజనం చేసే వారితో పోలిస్తే 15 శాతం ప్రోటీన్లు ఉన్న భోజనం తీసుకునే వారు ఒక రోజులో 260 క్యాలరీలు ఎక్కువగా తీసుకుంటారు. 70 శాతం అదనపు క్యాలరీలు మనం రోజూ తినే చిరు తిండ్లతోనే సమకూరుతుంది. సంవత్సరం గడిచే సరికి సుమారు ఐదు నుంచి ఎనిమిది కిలోల బరువు కూడా పెరుగుతాము. దీన్ని నివారించాలంటే మాంసం, చేపలు, కోడిగుడ్ల వంటి ఆహారాన్ని సాధారణంగా తీసుకునే దాని కన్నా ఎక్కువగా తీసుకోవాలి. మనం తీసుకునే ఆహారంలో ప్రోటీన్ల నిష్పత్తి తగ్గితే ఆకలి పెరుగుతుంది. తద్వారా ఇంకా తింటాం. దీంతో శరీరంలో కెలరీలు విపరీతంగా పెరిగిపోయాయి. ఆహారాన్ని స్వీకరించడంలో సమతుల్యత, వైవిధ్యం, మితంగా వ్యవహరించడం అనేవి ఆరోగ్యకరమైన అలవాటు. అలా అని ఒకేసారి తినేదాని కంటే అధికంగా పట్టించినా ఇబ్బందే. ఒక్కసారే ఎక్కువ మొత్తంలో తినేకంటే రోజులో ఎక్కువసార్లు కొద్దికొద్దిగా తినడమే ఆరోగ్యకరమని వైద్యులు చెబుతున్నారు. ఎక్కువ క్యాలరీలు పొందకుండా, ఒకే దానిని అతిగా స్వీకరించకుండా అనేక రకాలు ఆహార పదార్థాలను కొంచెంగా తీసుకోవడం మంచిది. పోషక పదార్థాలు అధికంగా ఉండే వివిధ రకాల ఆహార పదార్థాలను తీసుకోండి. ఈ లెక్కన మంచి ఆరోగ్యం కోసం వైవిధ్యమైన 30 నుంచి 35 రకాల పోషక పదార్థాలను తీసుకోవాల్సి ఉంటుంది. ఏ ఒక్క ఆహారం కూడా అన్నింటినీ అందించదు. మీ దినసరి ఆహార ఎంపికలో పప్పు ధాన్యాలతో చేసిన పదార్థాలు, పండ్లు, కూరగాయలు, పాల పదార్థాలు, మాంసం, చేపలు ఉండేలా చూసుకోవాలి.

దీని కోసం టైం టేబుల్‌ను తయారు చేసుకుని దాన్ని పాటించాలి. రోజు ఎన్ని కెలరీలను ఖర్చు చేయగలమో అంత మోతాదులోనే ఆహారం తీసుకోవాలి. ధాన్యాలు, పండ్లు, పప్పులు, కూరగాయలను అధికంగా తీసుకోండి. పచ్చి కూరగాయలు తీసుకుంటే పోషకాలు నేరుగా అందుతాయి. అన్నంలో, చపాతీల్లో కూర ఎక్కువ తినాలి. రోజు ఎంత తినాలి? అనే విషయంలో మన చేసే పని, ఎత్తు, ప్రస్తుత బరువు, వయస్సు, స్త్రీ, పురుషుడు ఇలా పలు లక్షణాలను అంచనా వేయాల్సి ఉంటుంది.

అధిక బరువు శరీరానికి చేటు చేస్తుంది. ఎత్తుకు సరిపోయేలా బరువు వుంటే చాలు. ఈ విషయంలో వైద్యుడిని సంప్రదించి సలహా తీసుకోండి. మితాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు. ఆహారాన్ని తీసుకోవడంలోనూ సమయపాలన తప్పనిసరి.

# అపూర్వరీతిలో స్వాగతించిన విద్యార్థి లోకం

- కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధించగలమని ఏయూ రుజువు చేసింది
- నాక్ స్కోర్‌తో దేశంలో నెంబర్ 2 స్థానంలో ఏయూ
- కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ఏయూ ప్రగతి సాధిస్తోంది
- ఏయూ వీసీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శనివారం ఉదయం వీసీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం వరుసగా రెండవ పర్యాయం ఆయనను వీసీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏయూ పరిపాలనా భవనం వద్దకు చేరుకున్న ఆయనకు రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ మెక్కను అందించి స్వాగతించారు. అనంతరం వర్సిటీ విద్యార్థులు, ఉద్యోగులు, ఆచార్యుల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. ఏయూలో చదువుకుంటున్న విదేశీ విద్యార్థులు సైతం విచ్చేసి ఆచార్య ప్రసాద రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ తమ ఆనందాన్ని, సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఎన్‌సిసి విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించి వర్సిటీ వ్యవస్థాపక ఉపకులపతి కట్టమంచి రామలింగారెడ్డి విగ్రహానికి రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌తో కలిసి పుష్పాంజలి అర్పించారు. అనంతరం కార్యాయలంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధించగలమని ఏయూ రుజువు చేసిందన్నారు. వందలాది విద్యార్థులు చూపిన ప్రేమ, అభిమానం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చాయని, గత నాలుగున్నర ఏళ్లుగా పడ్డ కష్టం, చేసిన అభివృద్ధిని గుర్తించి, ప్రశంసించే తత్వం వారిలో ఉండటం ఆశ్చర్యపరచిందన్నారు.





ఇటీవల ఏయూ సాదించిన నాక్ ఏ ప్లస్ ప్లస్ ర్యాంక్, 3.74 సిజిపిఏ దీనికి నిదర్శనమన్నారు. నేడు ఏయూ దేశంలోనే 2వ స్థానంలో నిలచిందన్నారు. కార్పొరేట్ విద్య సంస్థలకు ధీటుగా ఏయూ అభివృద్ధి సాధించిందన్నారు. నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఏయూను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసామన్నారు. క్రమశిక్షణ పెంపొందిస్తూ, గాడితప్పిన వ్యవస్థను చక్కదిద్దామన్నారు. ఈ ప్రక్రియలో సిబ్బంది పనితీరు, నిబద్ధత తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చాయన్నారు. నేడు తనకు రెండవ పర్యాయం వీసీగా అవకాశం ఇవ్వడం సంతోషాన్ని ఇస్తోందన్నారు. ఇప్పటికే ఏయూ ఒక నూతన శిఖరాన్ని చేరుకుందని, దీనిని నిలుపుకుంటూ మరింత ఉన్నతంగా ఎదగాల్సిన అవసరం



ఉందన్నారు. రాష్ట్రానికి ఉపయుక్తంగా ఏయూను నిలపడానికి పనిచేస్తామన్నారు.ఏయూ అభివృద్ధిలో పూర్వవిద్యార్థులు, ఉద్యోగులు, విద్యార్థుల తల్లిదండ్రులు,పరిశ్రమల భాగస్వామ్యం, సహకారం ఎంతో ఉందన్నారు

**శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం...**

ఆంధ్రవిశ్వవిద్యాలయం 2025-26లో శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ప్రారంభోత్సవ, ముగింపు వేడుకలకు దేశ ప్రధాని, రాష్ట్రపతులను ఆహ్వానిస్తామన్నారు. అదే విధంగా ప్రతీ నెల ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించే విధంగా ప్రణాళిక చేస్తామన్నారు. దీనికి సంబంధించిన కమిటీని త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. దీనిలో పూర్వ వీసీ ఆచార్య బీల సత్యనారాయణ, పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య జి.సుబ్రహ్మణ్యంలతో పాటు పలువురు సీనియర్ ఆచార్యులు భాగస్వాములవుతారన్నారు.

గ్లోబల్ డెస్టినేషన్ ఫర్ ఎడ్యుకేషన్‌గా భారత్‌ని నిలపాలని ప్రధాని మోదీ ఆశిస్తున్నారన్నారు. ప్రధాని చెప్పిన విధంగా దేశానికి అమృత్‌కాల్ నడుస్తోందని, ఏయూకు సైతం అమృత్ కాల్ నడుస్తోందని అన్నారు. రానున్న మూడు సంవత్సరాలు విశేష కృషిచేస్తామన్నారు.



**అందరికీ సమాన భాగస్వామ్యం కల్పిస్తూ వర్సిటీని సమగ్రంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.**

రూసా 3లో భాగంగా మెరుగైన నిధులను ఏయూ సాధిస్తుందన్నారు. ప్రస్తుతం సాదించిన నాక్ స్కోర్‌తో ఏయూ విదేశాలలో సైతం తమ కేంద్రాలను ప్రారంభించే అవకాశం ఉందన్నారు. విశ్వవిద్యాలయం అభివృద్ధిపైనే తన దృష్టి ఉంటుందన్నారు.

విలేకరులు అడిగిన రాజకీయ ప్రవేశం ఉంటుందా అన్న... ప్రశ్నకు సమాధానమిస్తూ తనకు విద్య బోధన అంటే ఇష్టమని, దీనికోసం సాఫ్ట్‌వేర్ రంగంలో ఎన్నో ఉన్నత అవకాశాలు వచ్చినా వదులుకున్నానన్నారు. వేలాది మంది విద్యార్థులను సాఫ్ట్‌వేర్ నిపుణులుగా అందించానన్నారు. వారి సంతోషం, అభివృద్ధి తనకు ఎంతో విలువైన సంపదగా నిలుస్తాయన్నారు. అయితే ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి అంటే చాలా ఇష్టమని, కష్టాలకు కృంగిపోకుండా పోరాడాలి, లక్ష్యాన్ని సాధించాలి అనడానికి ఆయన ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తారని అన్నారు. రాజకీయ నాయకులతో తాను సన్నిహితంగా ఉండటానికి కారణం వారి సహకారంతో ఏయూ అభివృద్ధికి బాటలు వేయడమే తన ఏకైక లక్ష్యమన్నారు. ఏయూ భూముల పరిరక్షణకు, మైదానాలను అభివృద్ధి చేయడానికి రాజకీయ నాయకుల సహకారం, సంబంధంతోనే సాధ్యపడిందని గుర్తుచేసారు. తనకు రాజకీయాలలో వెళ్లాలనే ఆలోచన లేదన్నారు.

ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్,ఓఎస్‌డి ఆచార్య వి.కృష్ణమోహన్, ఏయూ పూర్వ వీసీ ఆచార్య బీల సత్యనారాయణ,ఆచార్య జి.ఎస్.ఎన్ రాజు,పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య జి.సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాల్స్, డీన్స్, ఆచార్యులు,ఉద్యోగులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.



## పని ప్రదేశాల్లో మహిళలకు అన్ని విధాలుగా అండగా నిలవాలి

- స్నేహపూర్వక వాతావరణంలో పని చేసేలా పటిష్ట చర్యలు తీసుకోవాలి
- జిల్లా అధికారులకు సూచించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్
- పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం - 2013పై జిల్లా కోర్టులో అవగాహన సదస్సు



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** పని చేసే ప్రదేశాల్లో మహిళలకు అన్ని విధాలుగా అండగా నిలవాలని, ఆహ్లాదకర, స్నేహపూర్వక వాతావరణంలో విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ సూచించారు. మహిళలను కుటుంబ సభ్యుల్లా చూసుకోవాలని, వారి హక్కులకు ఎట్టి పరిస్థితుల్లోనే భంగం కలిగించేలా ఎవరూ వ్యవహరించరాదని హితవు పలికారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం – 2013పై స్థానిక జిల్లా కోర్టు నూతన భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు జరిగింది. జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఆలపాటి గిరిధర్ మాట్లాడు తూ చట్టం తాలూక ఉద్దేశాలను, మహిళలకు కల్పించిన రక్షణ చర్యలను వివరించారు. చట్టం గురించి అధికారులందరూ క్షుణ్ణంగా తెలుసుకోవాలని, పటిష్టం గా అమలు చేయాలని సూచించారు. ఆయా కార్యాలయాల పరిధిలో అవగాహన సదస్సులు నిర్వహించి మహిళలపై వేధింపుల నిరోధక చట్టం గురించి విస్తృత అవగాహన కల్పించాలని చెప్పారు. మాటల ద్వారా గానీ, చేష్టల ద్వారా గానీ, ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ మహిళలపై వేధింపు చర్యలకు పాల్పడరాదని అలాంటి సంఘటనలు జరిగినప్పుడు జిల్లా అధికారులు చట్టంలో పేర్కొన్న నిబంధనలను, నియమావళిని పాటించాలని సూచించారు.

ఈ క్రమంలో ఆయనతో పాటు కార్యక్రమంలో భాగస్వామ్య మైన పలువురు న్యాయ నిపుణులు పలు అంశాలపై వారి అభిప్రాయాలను, అనుభవాలను అవగాహన సదస్సులో పంచుకున్నారు.

సదస్సులో విశాఖపట్టణం మెట్రో పాలిటిన్ సెషన్స్ జడ్జి ఎస్. శ్రీదేవి, విశాఖపట్ణం కోర్టు రెండో అదనపు జడ్జి ఎం. వెంకటరమణ, ఇతర అదనపు న్యాయమూర్తులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎం.వి. శేషమ్మ, ఇతర సీనియర్ సివిల్ జడ్జిలు, పలువురు మేజిస్ట్రేట్లు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, ప్రయివేటు సంస్థల ప్రతినిధులు, కళాశాలల ప్రిన్సిపాళ్ల, న్యాయవాదులు, కోర్టు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు పాటించాలి

- రోడ్డు భద్రతా మాసోత్సవాల ప్రారంభంలో జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్
- ఆర్కే బీచ్ కాళీమాత ఆలయం వద్ద నుంచి కొనసాగిన హెల్మెట్ బైక్ ర్యాలీ



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు తప్పక పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు తమ వంతు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల ప్రారంభంలో భాగంగా శనివారం ఉదయం ఆర్కే బీచ్ లోని కాళీమాత ఆలయం నుంచి హెల్మెట్ బైక్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ క్రమంలో మాసోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించాలని, రహదారి భద్రతా నియమాలు పాటించాలని, తద్వారా ప్రమాదాల నివారణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రమాదాలపై, భద్రతా నియమావళిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడమే



లక్ష్యంగా నిర్వహిస్తున్న మాసోత్సవాలు సత్ఫలితాలను ఇస్తాయని విశ్వసిస్తున్నానని పేర్కొన్నారు. రోజు రోజుకూ రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న దృష్ట్యా ప్రమాదాలను నియంత్రించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అధిక వేగం వల్ల ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని అందరూ జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. ప్రమాదాల నివారణకు ఇలాంటి వేదికలు ఎంతో దోహదపడతాయని



అభిప్రాయపడ్డారు. రవాణా శాఖ జాయింట్ కమిషనర్ డా. వడ్డి సుందర్ మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, కచ్చితంగా క్రమశిక్షణ పాటించాలని సూచించారు. సీటు బెల్టు, హెల్మెట్ ధరించడం ప్రతి ఒక్కరి విధి కావాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని పేర్కొన్నారు. ఉప రవాణా అధికారి రాజారత్నం మాట్లాడుతా స్పెషల్ డ్రైవ్ ద్వారా ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించగలిగామని గుర్తు చేశారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రయాణంలో మొబైల్ వాడకం, మద్యపానం, అతి వేగం వల్ల అధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా రవాణా శాఖ జాయింట్ కమిషనర్, ఉప రవాణా అధికార్లతో కలిసి జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ హెల్మెట్ బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించటంతో పాటు మాసోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏడీసీపీ శ్రీనివాస రావు, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఆర్.సిహెచ్.శ్రీనివాస్, రోడ్డు భద్రతా కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com